RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA




కార్తీక్
సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
డా॥ పెంటేల అసాధారణ్
MS.Mch.
న్యూరో సర్జన్
Regd No. 41265
24/7

భారతి
టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
డా॥ పెంటేల భారతి
M.D.D.G.O., (Osmania)
ఇన్‌ఫెర్టిలిటి స్పెషలిస్ట్
Regd No. 40936
అంబులెన్స్ సౌకర్యం కలదు

రోడ్ నెం. 1, లెనిన్ నగర్, నరసింహస్వామి గుడి రోడ్, ఖమ్మం. ఫోన్ : 08742-245213

# కామ్రేడ్ కి నివాళులర్పించిన దత్తు నాయక్

## ప్రజల పక్షపాతి సురవరం సుధాకర్ రెడ్డి.....

## బీ దత్తు నాయక్ ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, మాజీ నల్గొండ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి ఆగస్టు 22 శుక్రవారం రాత్రి 9.30 కు తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా అంతిమయాత్రలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి దత్తు నాయక్ వారి భౌతిక దయాన్ని నివాళులు అర్పించి అంతిమయాత్ర లో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ .. సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితాంతం ప్రజల కోసం కార్మికుల కోసం బడుగు జీవుల హక్కుల కోసం ముందుండి పోరాటం చేసిన నడిపించినటువంటి త్యాగధనుడు సుధాకర్ రెడ్డి . వామపక్ష పార్టీలను ఐక్యం చేసి విద్యుత్తు ఉద్యమాన్ని నడిపించిన ముఖ్య నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి . ప్రజల కోసం ప్రజల హక్కుల కోసం పార్లమెంట్ లో ప్రజావాణిగా నిలబడ్డారు. విద్యార్థి దశ నుంచి వామపక్ష ఐడియాలజీలో ప్రయాణం చేసి చివరి వరకు అదే ప్రయాణంలో నడిచారు. చివరికి వారి నేత్రాలను ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ లో దానం చేసి భౌతికయానికి కూడా వైద్య విద్యార్థులకు దానం ఇచ్చినటువంటి గొప్ప కమ్యూనిస్టు నాయకుడు. ఇలాంటి త్యాగం కేవలం కమ్యూనిస్టులకే చెందుతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో కందుకూరు మండల కార్యదర్శి కొమగల రాజు , బ్రహ్మచారి, దేవేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఆరోగ్యప్రదాయిని

## ముగ్గురికి రూ.5 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు

## లబ్ధిదారులకు అందజేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: సీఎంఆర్ఎఫ్ ఆరోగ్యప్రదాయిని అని, గుంటూరు నియోజకవర్గ ప్రజల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఆదివారం ముగ్గురు లబ్ధిదారులకు రూ.5 లక్షలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా నిధులు అందిస్తున్నామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చినా ఆదుకుంటున్నామని చెప్పారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ఏడాది కాలంలో దాతలు, ప్రభుత్వ సహకారంతో అధునాతన వైద్య పరికరాలు సమకూర్చామని తెలిపారు. వివిధ విభాగాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి, పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేస్తున్నామని అన్నారు.



# బాలాపూర్ వినాయక ఉత్సవాలకు..

# మంత్రులకు ఆహ్వానం.. పారిజాత నర్సింహారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో.. టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ... ప్రఖ్యాత కలిగిన బాలాపూర్వినాయకుడిని దర్శనానికి విచ్చేయ వలసిందిగా.. బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అలియాస్ (అనసూయ)ని బాలాపూర్ వినాయకుని దర్శనానికి విచ్చేయవలసిందిగా కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి ఎక్కే శ్రీనివాస్ నీరుడు శ్రీరాములు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



# కిస్మత్ పూర్ లోని మల్లన్న స్వామిని దర్శించుకున్న

## తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



రాజేంద్రనగర్,ఆగస్టు 24 (నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కిస్మత్ పూర్ లోని మల్లన్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ యాదవ్,ముత్యాలు,సురేష్ ముదిరాజ్,దశరథ్ పాల్గొన్నారు.

# ఐఆర్ఐఏ రాష్ట్ర సధస్సుకు

# ముఖ్య అతిథిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం ఐ టేక్ సిటీలోని యశోద హాస్పిటల్ లో ఐఆర్ఐఏ రాష్ట్ర సధస్సు యశోద హాస్పిటల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జీ ఎస్ రావు ఆధ్యక్షతన జరిగింది. ఈ రాష్ట్ర సధస్సుకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం యశోద హాస్పిటల్ యాజమాన్యం, వైద్య బృందం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఘనంగా సన్మానం చేశారు.






# మట్టి మాఫియా అడ్డగోలు తవ్వకాలు

- అడ్డు అదుపు లేకుండా అక్రమ రవాణా
- ఆ అక్రమార్కుడు కన్నుపడితే అంతే
- ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ తోలకాలు
- పట్టా భూముల్లో అక్రమంగా తవ్వుతున్న వైనం
- అనుమతులు ఉన్నాయంటూ బెదిరింపులు
- ఇది మీ భూమి అని గ్యారెంటీ ఏంటి అని బకాయింపులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, భారీ రియల్ వెంచర్లతో మట్టి, గ్రావెల్ కు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దీంతో అక్రమార్కులు అడ్డు అదుపు లేకుండా ఎక్కడ మట్టి కనిపిస్తే అక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డగోలుగా తవ్వి మట్టిని తరలిస్తున్నారు. వివరాల్లోకి వెళితే రిటైర్డ్ ఉపాధ్యాయుడైన గోగినేని ఉపేందర్ రావుకు నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం లో, ముదిగొండ మండలం చిరుమర్రి రెవెన్యూ సరిహద్దుల్లో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమి ఉన్నది. ఈ భూమిని గ్రామంలోని ఓ వ్యక్తికి కౌలుకి ఇచ్చాడు. గత యాసంగిలో సాగు పూర్తయిన తర్వాత పొలం వద్దకు వెళ్లలేదు. వీరి భూమికి అనుకొని ఉన్న చిరుమర్రి రెవెన్యూ పరిధిలోని వారి భూమిలో మట్టిని తవ్వి తరలించటం మొదలుపెట్టారు. జిల్లాలోనే ఓ బడా కాంట్రాక్టర్ కాంట్రాక్టు తీసుకొని మండలంలోని తన మనుషులకు మట్టిని తరలించే పని అప్పచెప్పాడు. ఇంకేముంది రాత్రి, పగలు అనే తేడా లేకుండా వేల కొద్ది ట్రిప్పులు మట్టిని తరలించారు. ఇలా తవ్వుతూ పక్కనే ఉన్న ఉపేందర్ రావు పొలంలో సైతం మట్టిని తవ్వి తరలించారు. యాసంగి సాగు పూర్తయ్యాక కౌలు రైతు పొలం వైపు రాకపోవటంతో అదే అదునుగా భావించి మట్టిని దర్జాగా తవ్వి తరలించారు. వర్షాలు పడి సాగు పనుల పెట్టడం కోసం పొలానికి వెళ్ళినప్పుడు పొలంలో పెద్ద పెద్ద గోతులు తవ్వి ఉండటం గమనించాడు. సుమారు పది గజాలు ఉపేందర్ రావు పొలం లోపలికి వచ్చి 10 నుంచి 15 అడుగుల లోతులో మట్టిని తవ్వారు. కౌలు రైతు ఉపేందర్ రావుకు విషయం తెలపగా సదరు వ్యక్తులను అడగ్గా పొరపాటున తవ్వాము మరలా పొలం బాగు చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్ని రోజులైనా పొలం బాగు చేయకపోగా మరో 10 అడుగులు ముందుకు వచ్చి మట్టిని తవ్వారు. ఈ విషయం గురించి నిలదీయగా అది మీ పొలం కాదు మీ పొలం అని గ్యారెంటీ ఏంటి మా పొలంలోనే తవ్వుతున్నాము మాకు అన్ని అనుమతులు ఉన్నాయని బుకాయించారు. దీంతో ఉపేందర్ రావ్ నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. సదరు వ్యక్తుల్ని పిలిపించగా అదే సమాధానం చెప్పడంతో మీకు ఏ అనుమతులు ఉన్నాయి వాళ్ళ పొలంలో పోవడానికి శనువ్వ ఎవరు అని గట్టిగా మందలించడంతో మరలా



పొలం బాగు చేస్తానని హామీ ఇవ్వడంతో పాటు, కాగితం కూడా రాసిస్తానని చెప్పాడు. ఆ తర్వాత వారం రోజులు అయినా ఆ ఊసే ఎత్తలేదు. మరలా ఉపేందర్ రావ్ పోలీస్ స్టేషన్కు వెళ్ళగా పోలీసులు ఇది సివిల్ మ్యాటర్ దీంట్లో మేము ఏమి చేయలేమని వారు చేతులెత్తేశారు. పట్టాదారు ఉపేందర్ ముదిగొండ తాసిల్దారు కూడా ఫిర్యాదు చేశాడు. వర్షాలు పడటంతో ప్రస్తుతం మట్టి తోవట్లేదని మరల కొద్ది రోజుల్లోనే మట్టి తరలించవచ్చు అని ఉపేందర్ రావు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి తనకు న్యాయం చేయాలని ఉపేంద్రరావు కోరుతున్నాడు.

# 20 నెలలు గడుస్తున్నా... అసైన్డ్ భూములను పట్టించుకోని ప్రభుత్వం ఉప్పరి శ్రీనివాస్

## ల్యాండ్ పుల్లింగ్ పేరుతో భూములను లాక్కున్నారు

## తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:): తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ.... హైదరాబాదులో అసైన్డ్ భూమి ఓనర్స్ అసోసియేషన్ -అసైన్డ్ భూమి సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంసుందరయ్యా విజ్ఞాన



కేంద్రంలో షోయబ్ హాలో నిర్వహించారు ఈ సమావేశంలో అసైన్డభూమి సమితి తెలంగాణ అధ్యక్షుడు ఉప్పరి శ్రీనివాస్ బహుజన్ సమాజ్ పార్టీ మరియు అసైన్డ్ భూమి సమితి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా గ్యార గోవర్ధన్ కి ఆహ్వానము అందడం జరిగింది ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు అసైన్డ్ భూమి ఎక్కువగా ఉన్నది మరియు ఆయా జిల్లాల నుంచి పెద్ద ఎత్తున అసైన్డ్ రైతులు పాల్గొనారు ఉప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ల్యాండ్ పుల్లింగ్ పేరుతొ. చాల మంది అసైన్డభూములను లాక్కోవడం జరిగింది ఆభూములను తిరిగి ఆ య యజమానులకు ఇచ్చేయాలి 2)కొందరు తెలిసి తెలియక అసైన్డ్ భూములను కోల్పోవడం జరిగింది వాటిని తిరిగి రైతులకు అప్పగించాలని మనవి. 3)నీటి ప్రాజెక్టులకు రిజర్వయిలకు కోసం పేదరైతుల నుండి తీసుకున్న భూములకు నష్టపరిహారం చెల్లిచాలి 4)పోట్ యాక్ట్ 1977 చట్టం ని రద్దు చేయాలి ఆ భూములు ఉన్న రైతులకు సంపూర్ణ భూ యాజమాన్య హక్కులు కల్పించాలి లేదంటే ప్రభుత్వం పై వ్యతిరేకత ఏర్పడుతున్నది గతంలో అసైన్డ్ భూములకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తామని చట్టాన్ని సవరించి అసైన్మెంట్ భూమి గల వ్యక్తులకు పట్టా పాస్ బుక్కులు అందజేస్తామని వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ అధ్యర్యంలో కాంగ్రెస్పార్టీ ప్రజలకు హామీ ఇచ్చింది.కనుక. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న ఇప్పటివరకు అసైన్డ్ భూముల మీద పెద్దగా ప్రభుత్వం స్పందించడం లేదు అని మాట్లాడుతూ ఇకనైనా రేవంత రెడ్డి ఒక్క నిర్ణయం తీసుకోవాలని కోరారు. జాతీయ పార్టీ అయిన బహుజన్ సమాజ్ పార్టీ ఉత్తరప్రదేశ్లో భయంజీ మాయావతి పేద ప్రజలకు భూమి అంచడం జరిగింది ఆ విధంగా పక్క రాష్టం ఆంద్రప్రదేశ్ భూమి పంచే కార్యక్రమం వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కూడా.అసైన్డభూములకు పట్టాలివ్వడం జరిగింది. గత ప్రభుత్వం తీసుకోలేదు అని మాట్లాడుతూ ఈ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకుపోవాల్సిందిగాని సంఘం ప్రతినిధులు అయినటువంటి ఏరోళ్ల శివయ్య ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో అసైన్డ్ భూమి సమితి తెలంగాణ అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ మరియు అసైన్డ్ భూమి ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రీనివాస్ మరియు వివిధ పార్టీల



అధ్యక్షులు మరియు అసైన్డ్ భూమి రైతులు పాల్గొని ఇకముందు ఈ ఉద్యమం పెద్ద ఎత్తున నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగిందిఈ కార్యక్రమంలో డి.సుదర్శన్ బాబు సలహాదారులు. కృష్ణవేణి స్టాలిన్ మహిళా అధ్యక్షురాలు. డి. శంకర్ ఏఐఎస్బిఆర్ పి సెక్రెటరీ. బింగి రాములు టాలౌనా వైస్. ప్రసిడెంట్. గుంటి. విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు

# కత్తి పోట్లు పొడుచుకున్న ఇద్దరూ వైకాపా కార్యకర్తలే

## వాళ్లిద్దరూ బొల్లా బ్రహ్మనాయుడు వద్ద పనిచేసిన వారే

నేటి శుభోదయ 24 ఆగస్టు పల్నాడు జిల్లా వినుకొండ : ఇరుకుటుంబాల మధ్య ఘర్షణకు రాజకీయ రంగు తన వద్దే పనిచేసిన ఇద్దరు వ్యక్తులు, వారి కుటుంబాల మధ్య ఘర్షణకు రాజకీయ రంగు పులిమి తెలుగుదేశం నిందలు వేయడం బొల్ల బ్రహ్మనాయుడు దిగజారుడుతనానికి నిదర్శమని ధ్వజం మెత్తారు వినుకొండ మార్కెట్ యార్డు చైర్మన్ మీసాల మురళీ యాదవ్. జీ అన్నవరం గ్రామంలో కత్తిపోట్లపై వైకాపా, బొల్లా రాజకీయంగా చేస్తున్న విమర్శలను ఘాటుగా ఖండించారు ఆయన ఊరు పోలేరమ్మ జాతర సందర్భంగా ప్రసాద్ గోపీల మధ్య వివాదాన్ని జరిగితే అది తెలుగుదేశం పార్టీకి ఎలా సంబంధమని ప్రశ్నించారు. వివరాల్లోకి వెళితే కత్తిపోట్లుకు దిగిన గోపీ, ప్రసాద్ ఇద్దరూ ఎంతోకాలంగా వైకాపాలోనే క్రియాశీలకంగా పనిచేస్తున్న వి?షయం నిజం కాదా అని నిలదీశారు. గోపి తాత రామ యోగియ్య 18ఏళ్లు బొల్లా పొలం వద్దనే మేనేజర్గాపనిచేశార ని, అతడి తొలగించి ప్రసాద్ను నియమించుకున్న తర్వాత ఇరువర్గాల మధ్య వివాదం మొదలైందన్నారు. పోలేరమ్మ జాతర సందర్భంగా చందాలు సేకరించే ప్రసాద్ గోపీ వాళ్ల ఇంటికి వెళ్లిన సమయంలో అది మాటామాట పెరిగింది, కత్తి పోట్లకు వెళ్లిందన్నది స్థానికంగా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమని తెలిపారు. గోపీప్రసాద్ ఇద్దరూ వైకాపాలో పనిచేస్తున్న ఫోటోలను కూడా ఆ సందర్భంగా చూపించారు మురళీ యాదవ్. జగన్ పర్యటన సందర్భంగా ప్రసాద్ ర్యాలీల్లో పాల్గొన్న దృశ్యాలు ప్రదర్శించారు. ఇవన్నీ మరుగున పరిచి బొల్లా బ్రహ్మనాయుడు,





వైకాపా పత్రిక సాక్షి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగానే అసలు ఈ గొడవలన్నిం టికీ ముఖ్య కారకుడే బొల్లా బ్రహ్మనాయుడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పచ్చని పల్లెల్లో స్వార్థ రాజకీయం కోసం బీసీలు, ఇతర కులాలు, వర్గాల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్నారని వాపో యారు. గతంలో ఎప్పుడూ వినుకొండలో ఇలాంటి పరిస్థితులు లేవని బొల్లా వచ్చిన తర్వాతనే కొట్లాటల పరిస్థితి తెచ్చారని అన్నారు. జీవీ ఆంజనేయులు ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకుడిగా 30ఏళ్లుగా రాజకీయంలో ఉన్నప్పటికీ ఎప్పుడూ ఇలాంటి దుస్థితి చూడలేదని, నూజెండ్ల మండలంలో బొల్లా రాజకీయం మొదలు పెట్టిన ఈ పదేళ్లలోనే దారుణాలన్నీ జరుగుతున్నాయన్నారు. వైకాపా వాళ్లే తన్నుకుని, పొడుచుకుని, చంపుకుని ఇతరులపై నిందలు వేస్తుంటే జనాలు చూసి నవ్వుతున్నారన్న మురళీ యాదవ్. ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలని హిత వు పలికారు. సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం, స్థానికంకా చీఫ్విప్ జీవీ ఆంజనేయులు చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఇలాంటి అకృత్యాలకు పాల్పడుతున్నారని తూర్పారబట్టా రు. గతంలో రషీద్ హత్య విషయంలో కూడా ఇలానే దుర్మార్గంగా వ్యవహరించారని అన్నారు. బొల్లా బ్రహ్మనాయుడు అప్పుడే తన మనుషులకు సర్దిచెప్పుకుంటే పరిస్థితులు ఇంతవరకు వచ్చేవా అని ప్రశ్నించారు. అతడు ఎమ్మెల్యేగా ఉన్న అయిదేళ్లలో తెలుగుదేశం పార్టీ వారిని వెంటాడి వేధించి, దాడులు చేసి, కేసులు పెట్టి జైళ్లలోకి నెట్టిన కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంతో సంయమనంతో వ్యవహరిస్తున్నామన్నారు. ఎవర్నీ ఇబ్బంది పెట్టొద్దని ఎమ్మెల్యే జీవీ అంజనేయులు పదేపదే చెబుతుంటారని తెలిపారు. గడిచిన ఎన్నికల్లో బొల్లా చేసిన అరాచకాల కారణంగానే ప్రజలు 30వేల ఓట్లతో అతడిని ఓడించారని అన్నారు. వైకాపా అధ్యక్షుడు జగన్ కూడా ఇదే బాపతి అన్న మురళీ యాదవ్ అప్పట్లో వై.ఎస్. వివేకా హత్య కేసుని ఇలానే చంద్ర బాబుపై వేయాలని చూశారని ఎద్దేవా చేశారు. వినుకొండలో బొల్లా చేసిన కబ్జాలు. రౌడీయిజంని ఇంకా ఎవరు మరిచిపోలేదన్నారు. దయచేసిన ప్రశాంత పల్లెల్లో చిచ్చు పెట్టొద్దని, విద్వేషాలు రేపొద్దని సూచించారు. బొల్లా బ్రహ్మనాయుడు వయస్సు రీత్యా అయినా కాస్తంతా హుందాగా ప్రవర్తించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కొమ్మ శ్రీను, వీరగంధం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 134, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 25 - ఆగష్టు - 2025 , వెల రూ.5/-

## ఉక్రెయిన్ కు అమెరికా భారీగా ఆయుధ సాయం..!

ఉక్రెయిన్‌కు 3,350కి పైగా క్షిపణులు పంపనున్న అమెరికా

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదించిన ఆయుధ ప్యాకేజీ




నిధులు సమకూరుస్తున్న యూరోపియన్ దేశాలు

రష్యాపై ప్రయోగించాలంటే

పెంటగాన్ అనుమతి తప్పనిసరి

మొత్తం 32.2 కోట్ల డాలర్ల విలువైన సైనిక సాయం

ఆరు వారాల్లో కీవ్‌కు చేరనున్న కొత్త ఆయుధాలు

గగన్ యాన్ మిషన్ లో కీలక ముందడుగు...

## ఇస్రో ఎయిర్ డ్రాప్ టెస్టు విజయవంతం

గగన్‌యాన్ మిషన్ కోసం ఇస్రో కీలక పరీక్ష విజయవంతం




పారాచూట్ ఆధారిత వేగాన్ని తగ్గించే వ్యవస్థపై ప్రయోగం

ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్ (ఐఏడీటీ–01) సక్సెస్

వ్యోమగాముల సురక్షిత ల్యాండింగ్‌కు ఈ పరీక్ష కీలకం

## భారత్ లో పర్యటించనున్న జెలెన్ స్కీ

కీవ్ పర్యటనలో జెలెన్ స్కీని భారత్ కు ఆహ్వానించిన మోదీ

ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపర్చుకోవడమే లక్ష్యంగా టూర్




ఈ ఏడాది చివరిలో రష్యా ప్రెసిడెంట్ పుతిన్ కూడా భారత్ కు రాక

వినాయక చవితి వేళ తియ్యని కబురు

## చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

గణేశ్ మండపాలకు, దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

అనుమతి ఉన్న మండపాలకే ఈ సౌకర్యం వర్తింపు

ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాలు

వేగంగా జరుగుతున్న హైదరాబాద్ గణేశ్ మండపాల ఏర్పాటు

తుది దశకు చేరిన ప్రఖ్యాత ఖైరతాబాద్ గణపతి విగ్రహం పనులు




హైదరాబాద్: తెలంగాణలో పండుగ వాతావరణం నెలకొంటున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ నిర్వాహకులకు ఒక తీపికబురు అందించింది. వినాయక చవితి, దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే గణేశ్, దుర్గామాత మండపాలకు మిగతా.. 2లో

# సుప్రీంకోర్టు తీర్పుతో
# వారిలో భయం మొదలైంది

### పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో గెలవాలని డిమాండ్



హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే తక్షణమే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి, ఉప ఎన్నికలను ఎదుర్కొని గెలవాలని ఆయన సవాల్ విసిరారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకొని ఉప ఎన్నికలకు రావాలని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో ఓటమి భయం మొదలైందని కేటీఆర్ అన్నారు. అందుకే వారు రాజీనామా చేసేందుకు వెనుకాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే 'హైడ్రా' వ్యవస్థ పనిచేస్తోందని, దాని ఆగడాల వల్ల ఒకప్పుడు దేశానికే తలమానికంగా ఉన్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కంటే, రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల కాలంలోనే ఎక్కువ అప్పులు చేశారని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని కేటీఆర్ నిలదీశారు.

మిగతా.. 2లో




## సురవరం సుధాకర్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచేలా కేబినెట్ లో నిర్ణయం తీసుకుంటాం: సీఎం రేవంత్ రెడ్డి

- పీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్ నివాళి
- సిద్ధాంతాలకు కట్టుబడిన గొప్ప నేత సురవరం అని కొనియాడిన ముఖ్యమంత్రి
- సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ
- గద్దర్, జైపాల్ రెడ్డిల మాదిరిగానే సురవరంకు సముచిత గౌరవం ఇస్తామని వెల్లడి



ఓట్ల తారుమారుకు
## మోదీ యత్నం

- బిహార్లో జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) ద్వారా పేదల ఓట్లు దొంగిలించాలి
- చిన్న పిల్లలు సైతం 'ఓట్ల దొంగా.. గద్దె దిగు' అంటున్నారు
- 98.2 శాతం మంది డాక్యుమెంట్లు సమర్పించారు
- ధ్రువపత్రాలకు ఇంకా 8రోజుల సమయం మాత్రమే ఉంది




20 ఏళ్ల తరువాత
## ఓయూకు సీఎం...
సమస్యల పరిష్కారంపై విద్యార్థుల ఆశలు

- రెండు దశాబ్దాల తర్వాత ఓయూకు సీఎం రేవంత్ రెడ్డి
- విద్యా సంస్కరణలపై ప్రసంగించనున్న ముఖ్యమంత్రి
- వేల సంఖ్యలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్–టీచింగ్ పోస్టులు
- భూకబ్జాలు, విద్యార్థి సంఘ ఎన్నికల నిర్వహణపై విద్యార్థుల డిమాండ్
- సీఎం దృష్టికి సమస్యలు తీసుకెళ్లేందుకు సిద్ధమైన విద్యార్థి లోకం




### బంగాళాఖాతంలో అల్పపీడనం...
## ఉత్తరాంధ్రకు మళ్లీ వర్ష సూచన

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) వెల్లడించింది. వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం (ఆగస్టు 25) ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలకు సమీపంలో వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. దీని కారణంగా రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్ర వాతావరణంలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రలోని జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడతాయని వివరించారు. సోమవారం రోజున శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ప్రఖర్ జైన్ తెలిపారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

### శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో
## 4,71,386 క్యూసెక్కులు

శ్రీశైలం: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతోంది. ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో అధికారులు నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 4,71,386 క్యూసెక్కుల మేర ఇన్‌ఫ్లో ఉండగా, 5,05,150 క్యూసెక్కులుగా ఔట్‌ఫ్లో నమోదైంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం నీటి విడుదల వివరాలు ఇలా ఉన్నాయి: పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా: 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం ద్వారా: 35,315 క్యూసెక్కులు,, కుడి గట్టు విద్యుత్ కేంద్రం ద్వారా: 21,775 క్యూసెక్కులు, స్పిల్‌వే గేట్లు (10) ద్వారా: గేట్లను 18 అడుగుల మేర ఎత్తి, 4,18,060 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల,

**ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో:**

నీటిమట్టం: 881.50 అడుగులు (పూర్తి స్థాయి %-% 885 అడుగులు), నీటి నిల్వ సామర్థ్యం: 215.80 టీఎంసీలు, ప్రస్తుతం నిల్వ ఉన్న నీరు: 196.11 టీఎంసీలు .

### వినాయక చవితి వేళ తియ్యని కబురు
## చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని, అయితే నిర్వాహకులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొంది ఉండాలని స్పష్టం చేసింది. ఈ నెల 27వ తేదీ నుంచి గణేశ్ చతుర్థి ఉత్సవాలు ప్రారంభం కానుండటంతో ప్రభుత్వ నిర్ణయంపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాజధాని హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో మండపాల ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ముఖ్యంగా, తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహ నిర్మాణ పనులు తుది ఘట్టానికి చేరుకున్నాయి. ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను ప్రకటించడంతో ఈ ఏడాది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో మండపాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గనుంది.

## సుప్రీంకోర్టు తీర్పుతో వారిలో భయం మొదలైంది

గతంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిందని కేటీఆర్ గుర్తుచేశారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్‌ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నప్పటికీ, కేసీఆర్ నాయకత్వంలో ఆరు నెలల్లోనే విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. దీంతో నగరంలో ఇన్వర్టర్లు, జనరేటర్ల అవసరమే లేకుండా పోయిందన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో రాజకీయాలు చేయకుండా హైదరాబాద్‌ను అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉండేలా అభివృద్ధి చేశామని చెప్పారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ పండుగలకు సమ ప్రాధాన్యత ఇస్తూ మతసామరస్యాన్ని కాపాడామని అన్నారు. అందుకే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా గులాబీ జెండాకే పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేతో సహా పార్టీ మారిన వారంతా ప్రజల కోసం కాదని, కేవలం తమ స్వార్థ ప్రయోజనాలు, ఆర్థిక లాభాల కోసమే కాంగ్రెస్‌లో చేరారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ప్రజలకు మేలు చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి చూపించాలని ఆయన పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం టైంపాస్ మాటలు చెబుతూ, కేసీఆర్‌పైన, తనపైన కేసులు పెడతామని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. నాయకులు పార్టీని మోసం చేసి వెళ్లినా, బీఆర్ఎస్ కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటున్నారని కేటీఆర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### 27 వేల నూతన కార్డుదారులకు
## తొలిసారి సన్నబియ్యం
### జిల్లాలో మొత్తం రేషన్ కార్డులు 2,70,731
### 5,127 మెట్రిక్ టన్నుల రైస్ కేటాయింపు
### వచ్చేనెలలో నూతన లబ్ధిదారులకు పంపిణీ
### జిల్లాకు 2.4 లక్షల చేతి సంచులు రాక
### దసరాకు సంచులు ఇచ్చేందుకు సన్నాహాలు




మహబూబాబాద్ : జిల్లాలో కొత్త రేషన్‌కార్డులు పొందిన పేదలకు సెప్టెంబర్ నెల నుంచి సన్నబియ్యం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కార్డుదారుకుల రేషన్ కోటా కూడా కేటాయించి, విడుదల చేశారు. దీంతో వచ్చేనెల నుంచి కొత్త కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గత జూన్, జూలై, ఆగస్టు నెలకు సంబంధించిన రేషన్ బియ్యం అందించడం జరిగింది. ఈ సారి ఒక నెలకు సంబంధించిన రేషన్ బియ్యం మాత్రమే చౌకదారుల దుకాణం నుంచి అందించనున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డు దారులకు ఒక చేతి సంచిని కూడా ఉచితంగా అందించనుంది. కొత్త కార్డుదారులకూ రేషన్ అందుతుండడంతో లబ్ధిదా రులు ఆనందంతో ఉన్నారు.

పెరిగిన కార్డులు ..

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తోంది. గత మూడు నెలలకు సంబంధించిన రేషన్‌బియ్య జూన్‌లో అందించగా ఈ సారి ఒకే నెలకు సెప్టెంబర్ నెలకు సంబంధించిన కోటా విడుదల చేసింది. జిల్లాలో ఏఎఫ్ఎసీ కార్డులు 16823 ఉండగా ఎఫ్ఎసీ 2,53,906 కార్డులు, ఏఏపీ 2 కార్డులు వెరసి 2,70,731 రేషన్‌కార్డులు మహబూబాబాద్ జిల్లాలో ఉన్నాయి. అన్ని రేషన్‌కార్డులలో 8,03,717 మంది సభ్యులు ఉన్నారు. అన్ని రేషన్‌కార్డులకు కలిపి సెప్టెంబర్ నెలలో 5,127.945 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కేటాయించడం జరిగింది. అయితే రేషన్‌కార్డులు పెరగడంతో పాటు బియ్యం కోటా కూడా పెరగడం జరిగింది.

కొత్త రేషన్‌కార్డులు ఇలా..

జిల్లాలో 2,43,204 పాత రేషన్‌కార్డులు ఉండగా, వాటికి 4,804 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేసేవారు. అలాంటిది ప్రస్తుతం కొత్తగా 2,7527 రేషన్‌కార్డులు మంజూరయ్యాయి. అయితే కటాఫ్ తేదీలోపు మంజూరైన వారికి సుమారు 323 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం మంజూరైంది. పదేళ్లుగా రేషన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి రేషన్‌కార్డు లభించడంతో ఆనందంతో ఉన్నారు.

గోదాంలలో చేతి సంచుల నిల్వలు..

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం రేషన్‌కార్డుల పంపిణీ పథకంలో రేషన్‌కార్డుదారులకు ప్రత్యేకంగా చేతి సంచులను రూపొందించింది. తెలంగాణ సివిల్ సప్లై కార్పొరేషన్ నుంచి మహబూబాబాద్ జిల్లాలోని ఆరు ఎంఎల్ఎస్ పాయింట్లకు చేతి సంచులు చేరుకున్నాయి. కేసముద్రంలో 37,914, మహబూబాబాద్‌లో 52,315, తొర్రూరులో 39,062, మరిపెడకు 45,714, గార్లకు 42,862, కొత్తగూడకు 22,676 సంచులు చేరుకున్నట్లు ఆయా ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి సమాచారం అందింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న అభయహస్తం పథకంలోని ఆరు గ్యారెంటీల ఇందిరమ్మలోగోతో తెల్లటి సంచిని తయారు చేసి చేతి సంచిపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రాలతో ముద్రించి ఉన్నాయి. వచ్చే నెలలో రేషన్ డీలర్ల ద్వారా పంపిణీ చేయనున్నట్లు తెలుస్తోంది.

ఒక్క నెల కోటా మాత్రమే పంపిణీ : ప్రేమ్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి

సెప్టెంబర్ నెలకు సంబంధించిన సన్నబియ్యం మాత్రమే మం జూరు అయ్యాయి. ఈ సారి రేషన్‌కార్డులు పెరిగాయి. దాంతో రేషన్ బియ్యం కోటా కూడా పెరిగింది. జిల్లాలో అన్ని రేషన్‌కార్డులు కలిపి 2,70,731లు ఉండగా అందులో 8,03,715 మంది సభ్యులు ఉన్నారు. వారికి గాను 5127.945 మెట్రిక్ టన్నుల బియ్యం అందించనున్నాం. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులలో కటాఫ్ తేదీలోపు మంజూరైన వారికి బియ్యం పంపిణీ చేయనున్నాం.

## ఉక్రెయిన్ కు అమెరికా భారీగా ఆయుధ సాయం..!

ఢిల్లీ: రష్యా దాడులతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌కు అండగా నిలుస్తూ అమెరికా మరో భారీ సైనిక సాయాన్ని ప్రకటించింది. కీవ్ గగనతల రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేసే లక్ష్యంతో 3,350కి పైగా అత్యాధునిక ఎక్స్‌టెండెడ్ రేంజ్ అటాక్ మ్యూనిషన్ క్షిపణులను సరఫరా చేసేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారు. అయితే, ఈ శక్తిమంతమైన ఆయుధాలను రష్యా భూభాగంపై ప్రయోగించాలంటే ఉక్రెయిన్ తప్పనిసరిగా పెంటగాన్ అనుమతి తీసుకోవాలనే కీలక షరతు విధించారు. ఈ ఆయుధాల కొనుగోలుకు అవసరమైన నిధులను యూరోపియన్ దేశాలు సమకూరుస్తుండగా, రాబోయే ఆరు వారాల్లో క్షిపణులు ఉక్రెయిన్‌కు చేరనున్నాయి. 240 నుంచి 450 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఈ %జు=ూవీ% క్షిపణులకు ఉంది. అయితే, వీటి వినియోగంపై అమెరికా నియంత్రణ ఉంచడం గమనార్హం. ఇప్పటికే రష్యాలోని లక్ష్యాలపై దాడి చేయడానికి అమెరికా అందించిన లాంగ్-రేంజ్ ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్స్ వాడకాన్ని పెంటగాన్ నిరోధిస్తోందని, ఇది కీవ్ ప్రతిదాడుల సామర్థ్యాన్ని పరిమితం చేస్తోందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. తాజా సాయంలో భాగంగా అమెరికా మొత్తం 32.2 కోట్ల డాలర్ల ప్యాకేజీని ప్రకటించింది. ఇందులో 17.2 కోట్ల డాలర్లను ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థల కోసం, మరో 15 కోట్ల డాలర్లను ఆర్మర్డ్ వాహనాల నిర్వహణ కోసం కేటాయించనున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా దాడులు మళ్లీ తీవ్రతరం కావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు

### గగన్ యాన్ మిషన్ లో కీలక ముందడుగు...
## ఇస్రో ఎయిర్ డ్రాప్ టెస్టు విజయవంతం

ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ దిశగా మరో కీలక మైలురాయిని అధిగమించింది. మానవసహిత అంతరిక్ష యాత్రలో వ్యోమగాముల భద్రతకు అత్యంత ముఖ్యమైన పారాచూట్ వ్యవస్థ పనితీరును పరీక్షించేందుకు చేపట్టిన "ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్ (ఐఏడీటీ-01)"ను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇస్రో ప్రకటించింది. ఈ ప్రయోగం గగన్‌యాన్ మిషన్ విజయానికి చాలా కీలకమైనదిగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంతరిక్షం నుంచి భూమికి తిరిగి వచ్చే క్రమంలో వ్యోమగాములు ఉండే మాడ్యూల్ వేగాన్ని నియంత్రించి, దానిని సురక్షితంగా దించడం కోసం ఈ పారాచూట్ వ్యవస్థను ఉపయోగిస్తారు. ఈ వ్యవస్థ మొదటి నుంచి చివరి వరకు ఎలా పనిచేస్తుందో సమగ్రంగా నిరూపించేందుకే ఈ తాజా పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా పారాచూట్ వ్యవస్థ పనితీరును విజయవంతంగా ప్రదర్శించినట్లు ఇస్రో వర్గాలు తెలిపాయి. ఈ కీలక ప్రయోగం కేవలం ఇస్రో ఒక్కటే కాకుండా, దేశంలోని పలు ప్రముఖ రక్షణ, పరిశోధనా సంస్థల సమష్టి కృషితో సాధ్యమైంది. భారత వైమానిక దళం , డీఆర్‌డీఓ, భారత నౌకాదళం, ఇండియన్ కోస్ట్ గార్డ్ ఈ పరీక్షలో ఇస్రోతో కలిసి పాలుపంచుకున్నాయి. ఈ సంస్థలన్నీ సమన్వయంతో పనిచేసి ఈ క్లిష్టమైన ప్రయోగాన్ని విజయవంతం చేశాయి. గగన్‌యాన్ మిషన్ ద్వారా వ్యోమగాములను సురక్షితంగా అంతరిక్షంలోకి పంపి, తిరిగి భూమికి తీసుకురావడమే లక్ష్యంగా ఇస్రో ముందుకు సాగుతోంది. ఈ ప్రయోగ విజయం ఆ లక్ష్య సాధనలో ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుంది.

## భారత్ లో పర్యటించనున్న జెలెన్ స్కీ

ఢిల్లీ: ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్ స్కీ త్వరలో భారత్ లో పర్యటించనున్నట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగు పర్చుకోవడమే ఈ పర్యటన ఉద్దేశమని ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పోలిష్ చుక్ తెలిపారు. జెలెన్ స్కీ పర్యటనకు సంబంధించి తేదీలను ఖరారు చేయడంపై కసరత్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గతేడాది ఆగస్టులో కీవ్ ను సందర్శించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీని భారత్ కు ఆహ్వానించారు. ఉక్రెయిన్‌లో శాంతి కోసం ప్రధాని మోదీ ఒత్తిడి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో ఉక్రెయిన్, రష్యా మధ్య శాంతి కోసం వాదిస్తూ "ఇది యుద్ధ యుగం కాదు" అని నొక్కి చెప్పారు. పుతిన్, జెలెన్ స్కీలతో టెలిఫోన్ సంభాషణలు జరిపారు. భారతదేశం రెండు దేశాల మధ్య శాంతిని కోరుకుంటుందని వెల్లడించారు. మరోవైపు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ఈ ఏడాది చివరలో భారత్ కు రానున్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచేలా కేబినెట్ లో నిర్ణయం తీసుకుంటాం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. నిరుపేదలు, బహుజనుల పక్షాన నిలిచిన గొప్ప నేతను కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో ఉంచిన సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహాన్ని ముఖ్యమంత్రి సందర్శించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సీపీఐ జాతీయ నాయకులు డి. రాజా, కె. నారాయణ, కూనంనేని సాంబశివరావు, అజీజ్ పాషాతో మాట్లాడి సురవరం గారితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "సుధాకర్ రెడ్డి గారు విద్యార్థి దశ నుంచి జాతీయ రాజకీయాల వరకు ఒకే సిద్ధాంతంతో, నిరాడంబరంగా జీవించారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసినా ఏనాడూ అహంకారం దరిచేరనీయలేదు. పాలమూరు బిడ్డగా బూర్గుల, జైపాల్ రెడ్డిల కోవలో ఆయన జిల్లాకు ఎంతో పేరు తెచ్చారు," అని కొనియాడారు. సురవరం ప్రతాప రెడ్డి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టాలని గతంలో సుధాకర్ రెడ్డి కోరగానే తక్షణమే అమలు చేశామని సీఎం గుర్తుచేశారు. "విలువలతో కూడిన నాయకులను గౌరవించుకోవడంలో మా ప్రభుత్వం ముందుంటుంది. కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ, గద్దర్, జైపాల్ రెడ్డిల పేర్లను చిరస్థాయిగా నిలిపాం. అదే విధంగా సుధాకర్ రెడ్డి గారిని కూడా శాశ్వతంగా గుర్తుంచుకునేలా సముచిత నిర్ణయం తీసుకుంటాం," అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తన సంతాప సందేశాన్ని పంపినట్లు సీఎం తెలిపారు.

## ఓట్ల తారుమారుకు మోదీ యత్నం

అరారియా, : ఓటర్ల జాబితాలను తారుమారు చేసేందుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. బిహార్లో జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) ద్వారా పేదల ఓట్లు దొంగిలించాలని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. చిన్న పిల్లలు సైతం 'ఓట్ల దొంగా.. గద్దె దిగు' అంటున్నారని.. ఈసీ వారితో మాట్లాడాలని సూచించారు. ఆయన చేపట్టిన 'ఓటర్ అధికార యాత్ర' ఆదివారం అరారియా చేరుకుంది. ఓటర్ అధికార యాత్ర సందర్భంగా రాహుల్, తేజస్వి బుల్లెట్‌పై కాసేపు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తి భద్రతావలయాన్ని ఛేదించుకుని వచ్చి రాహుల్ ఎడమ భుజంపై ముద్దుపెట్టాడు. వెంటనే భద్రతాసిబ్బంది అతడిని కొట్టి సెక్యూరిటీ జోన్‌కు దూరంగా తీసుకెళ్లి వదిలిపెట్టారు. ఇదిలా ఉండగా, బిహార్లో ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా చేపట్టిన ఓటర్ల డాక్యుమెంట్ల తనిఖీ ముమ్మరంగా సాగుతోందని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. ఇప్పటివరకు 98.2 శాతం మంది డాక్యుమెంట్లు సమర్పించారని తెలిపింది. ధ్రువపత్రాలకు ఇంకా 8రోజుల సమయం మాత్రమే ఉందని పేర్కొంది.

### 20 ఏళ్ల తరువాత ఓయూకు సీఎం...
### సమస్యల పరిష్కారంపై విద్యార్థుల ఆశలు

హైదరాబాద్: తెలంగాణ ఉద్యమాలకు ఊపిరిపోసిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలోకి సుమారు రెండు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి అడుగుపెట్టనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సోమవారం (25న) ఓయూను సందర్శించి, రాష్ట్ర విద్యారంగంలో చేపట్టనున్న సంస్కరణలపై కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ చారిత్రక పర్యటన నేపథ్యంలో, ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారంపై విద్యార్థులు గంపెడాశలు పెట్టుకున్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తమ గోడును వినిపించేందుకు సిద్ధమవుతున్నారు. యూనివర్సిటీలో అధ్యాపక, అధ్యాపకేతర పోస్టుల భర్తీ జరిగి దశాబ్దాలు గడుస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్క పోస్టును కూడా భర్తీ చేయకపోవడంతో వర్సిటీ అకడమిక్ పరంగా తీవ్రంగా దెబ్బతింటోంది. అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 1,400 టీచింగ్ పోస్టులకు గాను వెయ్యికి పైగా ఖాళీగా ఉన్నాయి. 2,300 నాన్-టీచింగ్ పోస్టులు కూడా భర్తీకి నోచుకోలేదు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే ఇంజనీరింగ్ విభాగంలో ఒక్క శాశ్వత ప్రొఫెసర్ కూడా లేరని, కాంట్రాక్టు, గెస్ట్ లెక్చరర్లతోనే నెట్టుకొస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉర్దూ విభాగంలో 19 మందికి గాను నలుగురు, సైకాలజీ, ఫిలాసఫీ విభాగాల్లో కేవలం ఇద్దరేసి ప్రొఫెసర్లు ఉండటం గమనార్హం. మరోవైపు, వందల ఎకరాల వర్సిటీ భూములు అన్యాక్రాంతం కావడం మరో పెద్ద సమస్యగా మారింది. నిజాం హయాంలో 2,200 ఎకరాలతో ఏర్పాటైన వర్సిటీ భూమి, ప్రభుత్వ రికార్డుల ప్రకారం 1950 నాటికి 1,627 ఎకరాలకు పరిమితమైంది. ప్రస్తుతం 251 ఎకరాలకు పైగా భూమి వివాదాల్లో ఉంది. కోర్టు విచారణలో సరైన పత్రాలు సమర్పించడంలో వర్సిటీ అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే భూసర్వే చేసి, హద్దులు నిర్ణయించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. వీటితో పాటు, ప్రజాస్వామ్యానికి వేదికగా నిలిచిన విద్యార్థి సంఘం ఎన్నికలను పునరుద్ధరించాలని విద్యార్థులు కోరుతున్నారు. ఓయూ నుంచి ఎదిగిన ఎందరో నేతలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారని గుర్తుచేస్తూ, ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సీఎం పర్యటన ఈ సమస్యలన్నింటికీ ఒక పరిష్కారం చూపుతుందనే ఆశాభావంతో విద్యార్థి లోకం ఎదురుచూస్తోంది.

## బాలకృష్ణకు అరుదైన అంతర్జాతీయ గౌరవం..

ఈ మైలురాయిని చేరుకుని, ఈ గౌరవాన్ని పొందిన తొలి భారతీయ నటుడిగా బాలకృష్ణ చరిత్ర సృష్టించారు. యాభై ఏళ్ల పాటు హీరోగా కొనసాగడం అనేది భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అరుదైన విషయం. ఈ విశేషమైన ఘనతను గుర్తించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ, బాలకృష్ణ సినీ ప్రయాణాన్ని ప్రశంసిస్తూ ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్‌లో ఒక భారీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ వేడుకలో బాలకృష్ణకు అధికారికంగా పురస్కారాన్ని అందజేయనున్నారు. ఈ వార్త తెలియగానే ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# శబరి గోదావరి వరద బాధితులను పరామర్శ

## వై.సి.పి, పార్టీ కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు అండగా ఉంటాం! రంపచోడవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి!

వి.ఆర్.పురం, ఆగష్టు 25(నేటి శుభోదయ ప్రతినిధి) : శబరి, గోదావరి వరద బాధితులను రంపచోడవరం, నియోజకవర్గ మాజీ శాసనస భ్యురాలునాగులపల్లి ధనలక్ష్మి,ఆదివారం వరరామ చంద్రాపురం, మండలంలో పర్యటించారు.ఈసందర్భంగా వార్డు సభ్యులు పరంకుశం శ్రీను, దేవి,ల కుమారుడు వంశీకృష్ణ ఇటీవల అకాల మరణం చెందడంతో ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను ఓదార్చి పరామర్శించారు. అలాగే వడ్డిగూడెం, పంచాయతీలోని వీడియో



కాలనీలో గల వైఎస్ఆర్సిపి కార్యకర్త ముత్యాల యశ్వంత్ బైక్ యాక్సిడెంట్ లో రెండుచేతులు విరిగి ఇబ్బందులు పడుతున్నారని తెలిసిన ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఓదార్చారు.అలాగే వివిధ కారణాల చేత ఇబ్బందిపడ్డ కార్యకర్త కుటుంబాలకు వెళ్లి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. నేనున్నాను మీవెనక వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉందని ధైర్యాన్ని భరోసాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వడ్డుగూడెంవడ్డీగూడం కాలనీ, శ్రీరామగిరి, రాజుపేట, చింతరేవుపల్లి, గ్రామాలలో పర్యటించి వరద బాధితులనుంచి వినతుల స్వీకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి వరదలలో నిర్వాసిత ప్రజలను ఆదుకునే విషయంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, నిర్వాసితులంటే ఈ కూటమి ప్రభుత్వానికి ఎందుకంత చిన్నచూపని ఆమె ప్రశ్నించారు.వరదలు వచ్చి సుమారుగా ఐదు, ఆరు, రోజులు కావస్తున్నా!శ్రీరామగిరి, వడ్డుగూడెం కాలనీ, చింతరేవుపల్లి, రామవరం, తదితర గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయని ప్రజలు బాధలు,వర్ణాతిరమని బాధితులను పట్టించుకునే విషయంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని,ఆమె ఆరోపించారు. గత వై.ఎస్.ఆర్, సీ.పీ, ప్రభుత్వ హయాంలో నిర్వాసితులకు అన్నీవిధాల న్యాయం జరిగిందని వివరించారు.ఈప్రాంతంలో ప్రతి ఏటావరదలు సంభవిస్తాయని స్థానిక మండల నాయకులకు నియోజకవర్గ ప్రస్తుత



శాసన సభ్యురాలుకు తెలియదా?ముందస్తుగా వరద సహాయ చర్యల్లోభాగంగా బఫర్ స్టాక్ ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు.వి.ఆర్.పురం, మండలంలో వరదలు సంభవించి గ్రామాలన్ని మునుగుతునా! నేటి వరకు స్థానిక శాసన సభ్యురాలు వరద బాధితులను పరామర్శించిన సందర్భంలేదని,నేటికీ అన్నీ గ్రామాలలో పూర్తిస్థాయిలో నిత్యవసర సరుకులు అందించలేదని దీన్నిబట్టి చూస్తుంటే ఈనాలుగు మండలాల్లో ఉన్నటువంటి ప్రజలమీద, వరద బాధితులమీద స్థానిక శాసన సభ్యురాలుకి ఏమాత్రంబాధ్యత ఉన్నదో అర్థమవుతోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వరద బాధితులను ఆదుకునే విషయంలో మండలానికి ఇద్దరు ఐ.ఏ.ఎస్,అధికారులను నియమించి బాధితులు అందరికీ



న్యాయంచేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. మేము అధికారంలో ఉన్నప్పుడు నాలుగు మండలాల్లోని సుమారుగా 32 గ్రామాలను ప్రయారిటీ హాబిడేషన్లోకి తీసుకువచ్చి ఆ రోజుల్లోనే సర్వేలు చేశాం, కుటమి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చి సుమారుగా ఒక సంవత్సరం నరకాలం అవుతున్నప్పటికీ నిర్వాసితులకు ఒక్కరూపాయి కూడా ఎవరికీ కూడా ఇచ్చినటువంటి సందర్భాలు లేవని ఇవ్వకపోగా సర్వేలపేరుతో కాలయాపనచేస్తూ నిర్వాసితులను అయోమయంలోకి నేడుతున్నారని వారన్నారు.ఇప్పటికైనా కూటమి నాయకులు వరద బాధితులకు పోలవరం నిర్వాసితులకు న్యాయం చేసేవిధంగా ముందుకు వెళ్లాలని హితావు పలికారు,ఈప్రాంత పోలవరం నిర్వాసితుల పక్షాన వరద బాధితుల పక్షాన వైయస్సార్



కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఉంటుందని న్యాయం జరిగే వరకూ పోరాడుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వి.ఆర్ పురం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, మాజీ మండల అధ్యక్షులు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పోడియం గోపాలరావు ఆర్టిఐ విభాగం అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, బీసీ సెల్ జిల్లా నాయకులు ముత్యాల గౌతం, ప్రభాకర్, వైస్ ఎంపీపీ ముత్యాల భవాని, రేఖపల్లి ఎం.పి.టి.సి, బంధం విజయలక్ష్మి, రాజుపేట సర్పంచ్ వడ్డాణపు శారద, మండల నాయకులు వడ్డాణపు చిన రాజారావు,కడుపు బాలు, కోటం జయరాజు, ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు, మాచర్ల వెంగళరావు, ఎస్సీ కాలనీ యూత్ కమిటీ సభ్యులు, మోడీ నరేష్, రేపు బాలరాజు, ముత్యాల జయరాజు,ముత్యాల రాంబాబు,శ్రీరామగిరి రాజుపేట రేఖపల్లి చింతరేవుపల్లి విఆర్ పురం వడ్డీగూడెం గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిద్ర మత్తులో ఫుడ్ సేఫ్టీ అధికార యంత్రాంగం

### ఆహారం పేరుతో అడుగు అడుగున కల్తీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కొత్త బస్టాండ్ పక్కన నూతనంగా ప్రారంభించబడిన "పిస్తా హౌస్" హొటల్ నిర్వహణపై నియంత్రణ కరువైంది. అక్కడ ఆహారం పేరుతో చేస్తున్న వ్యవహారం పేరుతో బెంబేలెత్తుతున్న స్థానిక ప్రజలు. మిగిలిపోయిన వ్యర్థ పదార్థాలను ఇష్టం వచ్చినట్లు రోడ్డు పక్కన పడేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా తయారవడమే కాకుండా,నాన్ వెజ్ వ్యర్థాలను తినడానికి వచ్చిన వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తూ స్థానికులను పరుగులు పెట్టిస్తున్నాయి. కిచెన్ కోసం ఏర్పాటు చేసే చిమ్నీల బ్లోయర్లు పై అంతస్తులో ఏర్పాటు చేయకుండా బిల్డింగ్ మొదటి అంతస్తులో ఏర్పాటు చేయడంతో విపరీతమైన శబ్దం కాలుష్యంతో పాటు దాని నుండి వెలువడే విష రసాయనాలు క్లోరోఫ్లోరో కార్బన్లు గాలిని కలుషితం చేస్తూ పక్కన ఉన్న గృహ సముదాయాలకు ఇబ్బందికరంగా మార్చుతూ మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఈ హొటల్ వెనుక భాగాన బస్టాండ్ ఉండటంతో బ్లోయర్లనుండి వెలువడే విషవాయులు ఆ ప్రాంతమంతా విస్తరించడం వలన దగ్గులు, తుమ్ములతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారాయి. ప్రజల ఇబ్బందులను ఏ మాత్రం పట్టించుకోకుండా లాభాలే ధ్యేయంగా హొటల్ యాజమాన్యం ప్రవర్తిస్తుంటే,పట్టించుకోవాల్సిన ఖమ్మం నగర పాలక సంస్థ కు చెందిన అధికారులు సదరు హొటల్ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. మరోవైపు ఫుడ్ సేఫ్టీ అధికార యంత్రాంగం నిద్ర మత్తులో జోగుతోంది అనడానికి ఎలాంటి సందేహం అవసరం లేదు మరి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## నిజాయితీ చాటుకున్న సత్తుపల్లి డిపో డ్రైవర్ బి. రాంబాబు

### ప్రయాణికుడు మర్చిపోయిన లక్ష రూపాయల నగదు తిరిగి అప్పగింత

### అభినందించిన డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి



సత్తుపల్లి, ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రయాణికుడు మర్చిపోయిన లక్ష రూపాయల నగదు తో కూడిన బ్యాగును తిరిగి అప్పగించి తన నిజాయితీ చాటుకున్న సత్తుపల్లి డిపో డ్రైవర్ బి రాంబాబు ఈ 825700, ఆదివారం ఎంజీబీఎస్ నుండి టి ఎస్ 04 జడ్ 0278 సూపర్ లగ్జరీ బస్సులో జోగులాంబ గద్వాల జిల్లా దర్రూరు గ్రామానికి చెందిన ఆటో నరసింహ అనే ప్రయాణికుడు సత్తుపల్లికి టికెట్ తీసుకొని ప్రయాణిస్తున్నాడు. సూర్యాపేట బస్టాండ్ లో భోజనానికి ఆగిన సమయంలో తన వద్ద లక్ష రూపాయల నగదుతో ఉన్న బ్యాగును మరిచిపోయి దిగిపోయినాడు. తరువాత తెలుసుకుని డ్రైవర్ బి రాంబాబు ఈ .825700 సమాచారం అందించగా డ్రైవరు వెళ్లి వెతకగా నగదుతో కూడిన బ్యాగు కనిపించడంతో జాగ్రత్తగా తన వద్ద ఉంచుకొని సత్తుపల్లి వరకు తీసుకువచ్చారు.వెనక వస్తున్న బస్సులో సత్తుపల్లి వరకు ప్రయాణించి డ్రైవర్ వద్దన్న బ్యాగును చూసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. డ్రైవర్ బి.ఆర్ బాబు తనకు దొరికిన నగదు తో కూడిన బ్యాగును స్టేషన్ మేనేజర్ జాలాది ఆనందం, సెక్యూరిటీ కానిస్టేబుల్ నరేష్ సమక్షంలో ఆధార్ కార్డు ఆధారంగా ప్రయాణికునికి తిరిగి నగదును అప్పగించారు. తను పోగొట్టుకున్న నగదు దొరుకుతుందని అనుకోలేదని సత్తుపల్లి డిపో డ్రైవర్ ఎంతో నిజాయితీతో తనకు డబ్బులు తిరిగి అప్పగించడం సంతోషంగా ఉందని ప్రయాణికుడు నరసింహ తెలిపారు. సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి కి, ఆర్టీసీ అధికారులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సొంత గూటిలో అసమ్మతి సెగలు....

### డివిజన్ నాయకుల సహకారంతో....

### తిరిగి కాంగ్రెస్ గూటికి చేరిన చెన్నారెడ్డి....



నేరెడ్ మెట్, ఆగస్టు 24,నేటి శుభోదయ ప్రతినిధి: మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ నాయకులు చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఓ పెండ్లి తంతులో తమ డివిజన్ నాయకులు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమించే మహోన్నత నేత మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకు వెళ్లడంతో హనుమంతరావు డివిజన్ నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మెజార్టీ సపోర్ట్ ఉంటే కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇటీవల నేరెడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ నాయకులతో సమావేశాన్ని నిర్వహించుకోవడం జరిగింది. 38 మంది చెన్నారెడ్డికి మద్దతు పలక గా ఓ ఇద్దరు మాత్రం వ్యతిరేకించారని తెలిపారు. 98% మెజారిటీ ఉన్న విషయాన్ని డివిజన్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, ఎస్సార్ ప్రసాద్,చంద్రశేఖర్,ఇందిరా ప్రియదర్శిని, డివిజన్ అధ్యక్షులు రాజా లింగం లు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకువెళ్లారు. మెజార్టీ మద్దతు ఉండడంతో మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు చెన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ఊపిరిగా ముందుకు సాగుతున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అడుగుజాడల్లో నడుస్తానని పేర్కొన్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. డివిజన్ ప్రజల సమస్యలు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లి అన్న ఆదేశాల మేరకు డివిజన్ ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు మద్దతు పలికిన ప్రతి డివిజన్ నాయకునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మైనంపల్లి హనుమంతరావు మాట తాను శాసనంల పాటిస్తానని ఎలాంటి పొరపాట్ల లకు తావివ్వని అన్నారు.

## ఉచిత మధుమేహ శిబిరానికి విశేష స్పందన...




కాప్రా ఆగస్టు 24: నేటి శుభోదయ ప్రతినిధి: కాప్రా సర్కిల్ నేతాజీ నగర్ చౌరస్తా సమీపంలోని అశ్విన్ డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు 150 మందికి పైగా వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా పలువురికి మధుమేహ వ్యాధికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సలహాలు, సూచనలు అందించారు. ప్రస్తుత జీవనశైలిలో మధుమేహం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రోహన్, సీనియర్ టెక్నీషియన్ సునీత, ల్యాబ్ ఇంచార్జి శివ, స్వీటీ తదితరులు పాల్గొని సేవలందించారు. అశ్విన్ డయాగ్నొస్టిక్ సెంటర్ యాజమాన్యం మాట్లాడుతూ, సామాజిక బాధ్యతగా ఇలాంటి మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను భవిష్యత్తులో నిర్వహిస్తామని తెలిపారు.

## ట్రాక్టర్ మెకానిక్స్ నైపుణ్యతను పెంచేలా కృషి చేస్తా

### ట్రాక్టర్ మెకానిక్స్ అధ్యక్షులు జి సీతారాం రెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం ట్రాక్టర్స్ మెకానిక్స్ అసోసియేషన్ ఆదివారం ఏకగ్రీవంగాఎన్నికయింది. అధ్యక్ష కార్యదర్శులుగా జి సీతారాం రెడ్డి, కే శామేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెకానిక్లను ఘనంగా సత్కరించారు. అనంతరం సీతారాం రెడ్డి మాట్లాడుతూ ట్రాక్టర్స్ మెకానిక్ నైపుణ్యత పెంచేందుకు కంపెనీ వాళ్లతో మాట్లాడి వర్క్ షాపులు నిర్వహిస్తామని అదేవిధంగా ప్రతి ఒక్క మెకానిక్ సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు కోరారు. నమోదు చేసుకున్న ప్రతి ఒక్క సభ్యుడికి కార్మిక శాఖ లేబర్ కార్డులను అందేలా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తారకరామా ఆటోనగర్ అధ్యక్షులు మహంకాళి మల్లికార్జున్, కేశ గాని రవి, భీముడు, ఎస్కే పాషా, పగడం ప్రసాద్, ఎస్.కె ఇబ్రహీం, సత్యనారాయణ మూర్తి, నాగయ్య, కాశీ గౌడ్, సైదారావు, వంశీకృష్ణ, వెంకట్ రెడ్డి, ఆదినారాయణ, చారి శ్యామ్, సుమారు 200 మంది ట్రాక్టర్ మెకానిక్స్ పాల్గొన్నారు.

## గుంటూరు కొత్తపేట పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించి, డి.ఎస్.పి అబ్దుల్.అజీజ్



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: ఈరోజు గుంటూరు కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి మరియు డ్రగ్స్ సరఫరా చేసి పోలీస్ కేసులో అరెస్ట్ కాబడిన ముద్దాయిలకు మరియు గతంలో గంజాయి సేవిస్తూ అరెస్టు కాబడిన ముద్దాయిలకు ఎస్ కె అబ్దుల్ అజీజ్ , ఈస్ట్ డిఎస్పి , గుంటూరు వారు , కొత్తపేట పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించి, గంజాయి అక్రమ రవాణా చేసిన, అమ్మిన లేదా గంజాయి సేవించినా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ ఐ లు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్చి ముక్కద్వారమును ప్రారంభించిన.. మాజీ మంత్రి

### యాదవ నగర్ కాలనీ ఆర్చి ముఖ ద్వారంను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ఆర్కే పురం డివిజన్ లో అల్కాపురి ఎక్స్ రోడ్, శ్రీకృష్ణ ఆలయం ప్రక్కన యాదవ నగర్ కాలనీ ఆర్చి ముఖ ద్వారం ను ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు సబితమ్మ అభిమానులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## కామ్రేడ్ సురవం సుధాకర్ రెడ్డి మృత దేహాన్నికి నివాళి అర్పించిన

### రాజేంద్రనగర్ మండల కార్యదర్శి,జిల్లా కార్యవర్గ సభ్యులు కన్యగారి నర్సింహ్మారెడ్డి.






రాజేంద్ర నగర్,ఆగస్టు 24(నేటి శుభోదయ): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్ర నాయకులు సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ జిల్లా పార్లమెంట్ సభ్యులుగా రెండుసార్లు ఎన్నికైన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులర్పిస్తున్న సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి,జిల్లా కార్యవర్గ సభ్యులు కన్యగారి నర్సింహ్మారెడ్డి,సిపిఐ రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు జే ఆనంద్ గౌడ్,సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు జె.విజయానంద్ గౌడ్,షఫీ,నాయకులు ప్రజాసంఘాల అధ్యక్ష కార్యదర్శులు మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ ఐడబ్ల్యూ మండల అధ్యక్షురాలు మునేశ్వరి,ప్రధాన కార్యదర్శి కన్యగారి లక్ష్మి,సిపిఐ ఎర్రబోడ కార్యదర్శి పాండు,చింతల్ మెట్టు కార్యదర్శి కాజా,ఎర్రబోడ సహాయ కార్యదర్శిలు మౌనిక, జ్యోతి,సిపిఐ మండల నాయకులు మన్మథ్రీ రామ్ చందర్,ఖలీల్ తదితరులు పాల్గొని కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంజుల మదన్ లాల్





ఏన్కూర్, నేడు శుభోదయం:: ఏన్కూర్ మండల పరిధిలోని రేపల్లెవాడ, మేడిపల్లి, రాజుల పాలెం ఏన్కూర్ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ వైరా మాజీ ఎమ్మెల్యే సతీమణి మంజుల మదన్ లాల్ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాలలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబాల తోపాటు ఇటీవల మృతి చెందిన వ్యక్తుల కుటుంబాల నివాసాలకు వెళ్లి పరామర్శించి ఓదార్చరు. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ నేనున్నానంటూ హామీ ఇచ్చారు.



రేపల్లెవాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కూరాకుల వెంకటేశ్వర్లు ఇంట్లో భోజన అనంతరం కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ..... రాబోయే స్థానిక ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ మండలంలో అన్ని స్థానాలు గెలిచి పార్టీ సత్తా చూపేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. మదన్ లాల్ జీవించి ఉన్నంతకాలం ప్రజలతో కలిసి వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించారని తన భర్త చూపిన మార్గంలో ముందుకు సాగటానికి నేను సిద్ధంగా ఉన్నానని, ఎవరు అధైర్య పడవద్దు అని ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఆమె కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ గ్రామ సర్పంచులు , బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులు

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



హైదరాబాద్, నేటి శుభోదయ ::: సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తో కలిసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సుధాకర్ రెడ్డి నిబద్ధత క్రమశిక్షణ పట్టుదల గల నాయకుడని విద్యార్థి దశ నుండే ప్రజా సంక్షేమం కోసం పరితపించిన యోధుడని అన్నారు. తుది శ్వాస వరకు విలువలకు కట్టుబడి జీవించిన మహానీయుడని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని శోకతప్త హృదయంతో భగవంతుని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , టి పి సి సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ , పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు,పుచ్చకాయల వీరభద్రం తదితర నాయకులు పాల్గొన్నారు.




## తులసమ్మ కు నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూరు మండల పరిధిలోని గ్రామానికి చెందిన కూచిపూడి తులసమ్మ దశదినకర్మ హాజరై కుటుంబ సభ్యులను ఓదార్చి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, భూక్య లాల్, దళపతి భువనేశ్వర్ రాజు, ఏన్కూరు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, సురేష్ , సామేలు, బానోతు తేజ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కుల ఆట కట్టించండి

**స్థానికులకే లైసెన్సులు మంజూరు చేయండి**

**డ్రా పద్ధతిలో దుకాణాలు కేటాయించండి**

**న్యాయం చేయాలంటూ వీధి వ్యాపారులు మంత్రి తుమ్మలకు వినతి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానికులైన పేదలకు వీధి వ్యాపారంలో లైసెన్సులు మంజూరు చేసి,డ్రా పద్ధతిలో దుకాణాలను కేటాయించి తమకు న్యాయం చేయాలని 44వ డివిజన్ సంబంధించిన వీధి వ్యాపారస్తులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో 2020లో 60 మంది పేదలకు వీధి వ్యాపారం చేసుకోవడానికి లైసెన్స్ మంజూరు చేసిన ఐదు కుటుంబాలకు చెందిన వారే దౌర్జన్యంగా, ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తమ అనుకూలస్తులతో అక్రమణలు చేసి పెత్తనం చెలాయిస్తున్నారని ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. దీంతో గత ఐదు సంవత్సరాల నుంచి ఖమ్మం నగర పాలక సంస్థ కు చెందిన ఆదాయాన్ని కోల్పోతుందని అన్నారు.ఇప్పటి నుంచైనా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించి 44 డివిజన్లో ఉన్న ఎస్సీ ,ఎస్టీ, బీసీ లలోని అర్హులైన పేదలకు, వికలాంగులకు లైసెన్స్ మంజూరు చేసి,డ్రా పద్ధతిలో దుకాణాలను కేటాయించి ఖమ్మం కార్పొరేషన్ కు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని తుమ్మలను వారు కోరారు.

## సిపిఐ అగ్రనాయకుడు సురవరం సుధాకర్ రెడ్డికి నివాళి

**జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య.**



రాజేంద్ర నగర్,ఆగస్టు24(నేటి శుభోదయ): హైదరాబాద్ కేంద్రంలోని హిమాయత్ నగర్ సిపిఐ అగ్ర నాయకుడు మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ జాతీయ సిపిఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి,భౌతిక కాయానికి హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో ఉన్న సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్ లో నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...పీడిత,తాడిత,జన హృదయ నేత సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటని విద్యార్థి నాయకుడిగా జర్నలిస్టుగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడిగా సమాజానికి విశిష్టమైన సేవలను అందించారని రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శిగా రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ ఉపప్రధాన కార్యదర్శిగా జాతీయ సిపిఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ మహోన్నతమైన ఉద్యమాలు నిర్మించిన ఘన చరిత్ర సురవరం సుధాకర్ రెడ్డి ది ఆయన కొనియాడారు.అనేకమైన ఉన్నతమైన పదవులు అధిరోహించినప్పటికీ ఎలాంటి ఆస్తులు సంపాదించుకోకుండా అత్యంత నిరాడంబరంగా జీవించారని, అవినీతికి తావు లేకుండా బంధుప్రీతికి తావు లేకుండా ఎర్రజెండా లక్ష్యాలను దశదిశలా వ్యాపింపజేసిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన అన్నారు.యూపీఏ 1 ప్రభుత్వం హయాంలో భారతదేశం తరఫున ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించిన గొప్ప మేధావి వారు గుర్తు చేశారు.నివాళులర్పించిన వారిలో సీపీఐ నాయకులు రాయస్వామి,పృథ్వక నర్సింగ్ రావు,కార్యవర్గ సభ్యులు ఆర్ యాదగిరి,మండల కార్యదర్శి నరసింహ,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ ఒకటిన పెన్షన్ విద్రోహ దినాన్ని విజయ వంతం చేయాలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: టీజీవో జిల్లా కార్యవర్గ సమావేశం టీజీవో భవన్ నందు కస్తాల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర టిజిఈజేఏసీ ప్రకటించిన కార్యచరణ ప్రకారం సెప్టెంబర్ ఒకటవ తారీఖున పెన్షన్ విద్రోహ దినాన్ని నిర్వహించడానికి దీనిలో భాగంగా జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నల్ల బ్యాడ్జీలు నల్ల డ్రస్సులతో నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని, అనంతరం హైదరాబాదులో పబ్లిక్ గార్డెన్లో జరిగే కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున గెజిటెడ్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా సెప్టెంబర్ 18 వ తారీకున ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగే బస్సు యాత్రలో ఉద్యోగులు అత్యధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అక్టోబర్ 12 న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో సకల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ , కార్యదర్శి సత్యం పదవీ విరమణ గురించి చర్చించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కు వారు చేసిన కృషి ఉన్నతమైనదని వారి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేయుటకు తీర్మానించారు. టీజీఈ హైట్స్ లో గెజిటెడ్ అధికారుల భాగస్వామ్యానికి అందరూ కృషి చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి కార్యదర్శి మోదుగు వేలాద్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి శ్రీనివాస్ అసోసియేట్ అధ్యక్షులు, కొండపల్లి శేషు ప్రసాద్ ట్రెజరర్ , టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రెటరీ డాక్టర్ బి విజయ్ కుమార్, టీజీఓ మహిళా అధ్యక్షురాలు జి . ఉష్మశ్రీ కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్, పుష్పరాజ్, వై మంజుల, తమ్మిశెట్టి శ్రీనివాస్, గోపాలకృష్ణ, కనపర్తి వెంకటేశ్వర్లు, జి రమేష్, మోదుగు వెంకటేశ్వర్లు, తాజుద్దీన్, చంద్రకళ, ఎస్ నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల నాలుగు మండలాల ప్రజలకు వంద 100 పడకల ఆసుపత్రి సంజీవిని లాంటిది!...

**బి.జె.పి, పార్టీ...**



వి.ఆర్.పురం, ఆగస్టు 24(నేటి శుభోదయ ప్రతినిధి): కూనవరం, వి.ఆర్.పురం,ఎటపాక, చింతూరు, మండలాల ప్రజలకు ఎప్పటినుండో ఎదురుచూస్తున్న 100 పడకల ఆసుపత్రి చింతూరికి మంజూరు అవటం హర్షనీయమని,బి.జె.పి, పార్టీ రాష్ట్ర నాయకులు సోమల రామారావు ,మాజీ బి.జె.పి, పార్టీ జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య,హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం బి.జె.పి, పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు,జిల్లా మహిళా కార్యదర్శి బొర్రా కామేశ్వరి, అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్, స్థానిక శాసన సభ్యులు మిర్యాల శిరీష దేవి,కి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పలుమార్లు బి.జె.పి, పార్టీ ప్రతినిధులు వైద్యశాఖ మంత్రి సత్య కుమార్,కి తెలిపామని, ఇంతకుముందు చింతూరు, కూనవరం, మండలాలు వి.ఆర్. పురం, ఎటపాక, ఆసుపత్రులు అభివృద్ధికి కూడా గత వైద్య మంత్రి కామినేని శ్రీనివాస్ మంజూరు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు సూపర్ సిక్స్ (6).ని అమలు చేయటం అర్షనీయమన్నారు. ఈ ప్రాంతంలో వైద్యాధికారులు పూర్తి సహకారం ఉంటుందని భవిష్యత్తులో ఇదే ఆసుపత్రి అన్ని జబ్బులకు అందుబాటులో వైద్యం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పోలవరం నిర్వాసితులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిన్యాయం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోదుగు పేరయ్య,కారం దారయ్య,కరక పవన్ కుమార్ , ఉయిక రత్తయ్య,సోముల సత్యనారాయణ,కుర్పతి కృష్ణార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవం

**ప్రముఖ కవి మాల్యశ్రీకి భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం ప్రదానం**

**కథల, కవితల సంకలనాలు ఆవిష్కరణ**

**బాల కథలకు, కవులకు, విజేతలకు నగదు పురస్కారాలు అందజేత**

**పురిమళ్ల సునంద సాహిత్య సేవ అద్వితీయం**

**ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంలోని ప్రముఖ సాహిత్య సంస్థ పురిమళ్ల ఫౌండేషన్ 7వ వార్షికోత్సవ మహోత్సవం ఆదివారం మంచికంటి మీటింగ్ హాల్లో వైభవంగా జరిగింది. నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో అంతర్జాతీయ స్థాయిలో



నిర్వహించిన పోటీల్లో బహుమతులకు ఎంపికైన కథల, కవితల పుస్తకాన్ని, బాల కవులు రాసిన కథలు, కవితలతో రూపొందిన సంకలనాన్ని అతిథులు ఆవిష్కరించారు. తొలుత ముఖ్య అతిథి, ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ పురిమళ్ల సునంద చేస్తున్న సాహిత్య సేవ అభినందనీయమని, అద్వితీయమని పేర్కొన్నారు. ఏడేళ్లుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వర్ధమాన రచయితలతో పాటు, బాల కవులను, కథకులనూ పోత్సహించడం అభినందించదగ్గ విజయమని పేర్కొన్నారు. అనంతరం ప్రముఖ కవులు రవిమారుత్, ఆనందాచారి, పుప్పాలకృష్ణమూర్తి, ప్రముఖ రచయిత్రులు రమాదేవి కులకర్ణి, మూర్తి శ్రీదేవి, విశ్మైక ప్రసంగిస్తూ పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు పురిళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు చేస్తున్న సేవలను కొనియాడారు. పురిమళ్ల పౌండేషన్ ఉద్దేశ్యాన్ని, లక్ష్యాలను వ్యవస్థాపకులు పురిమళ్ల సునంద వివరించారు. కథల, కవితల పుస్తకాన్ని అక్షరాల తోవ నిర్వాహకులు రాచమళ్ల ఉపేందర్ సమీక్షించారు. తొలుత తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతంతో సభ ప్రారంభమైంది.

### పురస్కారాలు ప్రదానం

ప్రతి ఏటా అందచేస్తున్న భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని ప్రముఖ రచయిత మాల్యశ్రీకి అతిధుల చేతుల మీదుగా అందచేసి సన్మానించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన కథకులకు, కవులకు పురస్కారాలు అందజేసి సన్మానించారు. ఆ తర్వాత బాలసాహిత్యంలో రాణించి పోటీల్లో విజేతలకు బాల కవులకు, కథలకు సన్మానం చేశారు. అనంతరం విజేతలు తమ స్పందనలు తెలిపారు. ఈ సభకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కవులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్,



కవయిత్రి తాళ్ళూరి లక్ష్మీ, కవులు దేవేంద్ర, కన్నెగంటి వెంకటయ్య, సయ్యద్ షఫీ, పోతగాని సత్యనారాయణ, కొత్తపల్లి శేషు, కపిల రాంకుమార్, కంచర్ల శ్రీనివాస్, మేడగాని శేషగిరి, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఐనాల సైదులు, కోంద్రు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# బాడీబిల్డింగ్లో భారత్ నుంచి ప్రపంచ ఛాంపియన్లు రావాలి:సినీ నటుడు అల్లు శిరీష్

## 'డెక్కన్ అప్రైజింగ్ 2025' కు అపూర్వ స్పందన.

రాజేంద్ర నగర్,ఆగస్టు24(నేటి శుభోదయ): భారత్ నుంచి క్రికెట్లో ప్రపంచ చాంపియన్లు వచ్చినట్టే,బాడీబిల్డింగ్లో కూడా ప్రపంచ ఛాంపియన్లు రావాలని సినీ నటుడు అల్లు శిరీష్ కోరారు.శంషాబాద్లోని ఎస్ఆర్ క్లాసిక్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన అతిపెద్ద సహజ శరీర దారుఢ్య పోటీలు 'డెక్కన్ అప్రైజింగ్ 2025'కు అపూర్వ స్పందన లభించింది.రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీలు ఆదివారం ముగిశాయి.ముఖ్య అతిథిగా విచ్చేసిన అల్లు శిరీష్ మాట్లాడుతూ నా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఫిట్నెస్ అభిమానిగా చాలామందికి తెలుసన్నారు.అన్ని ఫిట్నెస్ వేదికలలో ఎంతో ఇష్టమైనది ఈ ఐసీఎన్ అన్నారు.భారత్లో బాడీ బిల్డింగ్ అనగానే స్టెరాయిడ్ తో బాడీ బిల్డ్ చేస్తారన్న అపోహ ఉందన్నారు.కానీ ఐసీఎన్ మాత్రం దీనికి విరుద్ధంగా నిలుస్తుందన్నారు.ఇది ప్రపంచవ్యాప్త సహజ బాడీబిల్డింగ్ పోటీ అన్నారు.ఒలింపిక్ క్రీడాకారులను పరీక్షించే వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ ద్వారానే క్రీడాకారులను పరీక్షించనున్నారని తెలిపారు.తద్వారా విజయం ఏళ్ల తరబడి కృషి,క్రమశిక్షణ,అంకితభావానికి ఫలితంగా వస్తుందన్నారు.సహజ బాడీబిల్డింగ్ పట్ల నా ఆసక్తి మళ్లీ పెరిగిందన్నారు.నా ట్రైనర్ తరుణ్.. ఆయన ఒక ఐసీఎన్ అథ్లెట్ అన్నారు.గత ఏడాది నుంచి ఆయన మార్గదర్శకత్వంలో మళ్లీ నా శరీరాన్ని తీర్చిదిద్దుకోగలిగానని











చెప్పారు.నిజమైన ఫిట్నెస్ అనేది ఎలాంటి షార్ట్కట్లు లేకుండా సాధించవచ్చనే నమ్మకం కలిగిందన్నారు.హైదరాబాద్లోనే 450కి పైగా ఐసీఎన్ అథ్లెట్లు ఉన్నారంటే ఆశ్చర్యకరంగా ఉందన్నారు.ఈ సహజ బాడీబిల్డింగ్ కమ్యూనిటీ నిరంతరం విస్తరిస్తూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.యువతకు నా విజ్ఞప్తి ఒక్కటే..శరీరాన్ని తీర్చిదిద్దుకోవడానికి స్టెరాయిడ్లు అవసరం లేదన్నారు.సరైన ఆహారం,సరైన ట్రైనర్ మార్గదర్శకత్వం,నిరంతర క్రమశిక్షణ ఉంటే అద్భుతమైన శరీరాకృతిని సాధించవచ్చన్నారు.షార్ట్కట్లు ఆరోగ్యానికి హానికరమన్నారు. ఆరోగ్యం విషయంలోఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడ వద్దన్నారు.తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు నా మనవి ఒక్కటే.. బాడీబిల్డింగ్ను అధికారికంగా గుర్తించాలన్నారు.క్రీడాకారులకు స్పాన్సర్షిప్ను అందించాలన్నారు.ఎందుకంటే,బాడీబిల్డింగ్,పవర్లిఫ్టింగ్ క్రీడలు ఒలింపిక్స్లో గుర్తింపు పొందిన క్రీడలు అన్నారు.ఈ గుర్తింపు కూడా లేని క్రికెట్కే మన దేశంలో ఎంత ప్రాధాన్యం ఉందో అందరికీ తెలుసన్నారు.భారతదేశంలో బాడీబిల్డింగ్ తగిన గుర్తింపును లేకపోయినా,ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. క్రీడాకారులకు గౌరవంతో పాటు ప్రైజ్ మనీ కూడా లభిస్తుందన్నారు. రెండు రోజుల పాటు అత్యంత ఉత్సాహంగా ఈ పోటీలు జరిగాయి.ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది జరిగిన 70కు పైగా ఐసీఎన్ పోటీలలో ఇది అతి పెద్దదిగా నిలిచింది.ఈ ఈవెంట్కు వెల్వర్స్డ్ ప్రెజెంటింగ్ పార్ట్నర్గా వ్యవహరించింది.దేశ,విదేశాల నుంచి వచ్చిన నాలుగు వందల మందికి పైగా క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు.విభిన్న వయస్సు,వివిధ విభాగాలకు చెందిన వారు ఈ పోటీలో తమ ప్రతిభను ప్రదర్శించారు.బాడీబిల్డింగ్,ఫిట్ఫ్యాషన్,ఫిట్నెస్ మోడలింగ్,ట్రాన్స్ఫర్మేషన్ ఛాలెంజ్లలో పోటీ పడ్డారు.సినీ నటుడు అల్లు శిరీష్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఐసీఎన్ ఇండియా,ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు,డెక్కన్ అప్రైజింగ్ 2025 నిర్వాహకులు జే ఆచార్య మాట్లాడుతూ..ఐసీఎన్ ప్రపంచంలోనే అతిపెద్ద సహజ ఫిట్నెస్,సహజ ఫిట్ఫ్యాషన్,సహజ బాడీబిల్డింగ్ వేదిక అన్నారు. క్రీడాకారుల సమాజానికి మద్దతు ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు.మానిషి సామర్థ్యాన్ని గరిష్టమాకు ప్రత్యేకత ఇచ్చే అంశం మా డ్రగ్ టెస్టింగ్ విధానం అన్నారు.పాలీగ్రాఫ్ టెస్టింగ్,వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ ప్రోటోకాల్ ప్రకారం టెస్టులు నిర్వహిస్తామని చెప్పారు.మూత్ర నమూనాలు సేకరించి అమెరికాకు పంపించి టెస్టింగ్ చేయిస్తామన్నారు.సహజఫిట్నెస్,సహజఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.భారతదేశాన్ని 'మక్కా ఆఫ్ నేచరల్ ఫిట్నెస్'గా నిలబెట్టడమే మా లక్ష్యమన్నారు.హైదరాబాద్కు ప్రపంచ ప్రమాణాలతో మాదకద్రవ్య రహిత ఫిట్నెస్ పోటీలను తీసుకు వస్తున్నామనిచెప్పారు.అథ్లెట్లకు



అంకితభావం,అభిరుచిని ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ..కొత్త తరాన్ని ప్రేరేపించను న్నామని తెలిపారు.హైదరాబాద్లో సహజ ఫిట్నెస్,ఫిట్ఫ్యాషన్,బాడీ బిల్డింగ్లో అద్భుతమైన ప్రతిభ ఉందన్నారు.





ఈసారి 400 మందికి పైగా వ్యక్తిగత అథ్లెట్లు పోటీపడుతున్నారని చెప్పారు.950 పైగా ఎంట్రీలు వచ్చాయన్నారు. దీంతో 'డెక్కన్ అప్రైజింగ్ 2025' మా ఫెడరేషన్లో ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన 70కి పైగా ఈవెంట్లలోనే అతి పెద్దదిగా నిలవనుందన్నారు. ఇది సహజంగా డ్రగ్-ఫ్రీగా ఎలాంటి మందులు వాడకుండా నిర్వహించబడటం చాలా ముఖ్యమైన విషయం అన్నారు.భారత ప్రజలు ఆరోగ్యంగా,ఫిట్గా ఉండటానికి,డ్రగ్-ఫ్రీ క్రీడలను ప్రోత్సహించడానికి ఇది అత్యవసరమన్నారు.ఇది అంతర్జాతీయ స్థాయి పోటీ కావడంతో త్వరలో భారత ప్రతిభను బాలీ, దుబాయ్,ఆస్ట్రేలియా,న్యూజీలాండ్,యూరప్ మొత్తం,ఫ్రాన్స్, ఇటలీ, బెల్జియం వంటి దేశాలకు తీసుకెళ్తామన్నారు.ఈ సందర్భంగా ఐసీఎన్ ఇండియా హెడ్ జడ్జి జోయ్ కాంట్లిన్ మాట్లాడుతూ.. భారతదేశంలో సహజ ఫిట్నెస్,సహజ ఫిట్ఫ్యాషన్, సహజ బాడీ బిల్డింగ్ పోటీలు గత కొన్నేళ్లుగా విపరీతంగా జరుగుతున్నాయన్నారు. ఈ పోటీ ముఖ్య లక్ష్యం చిన్న వయస్సులో సహజ,డ్రగ్-రహిత ఫిట్నెస్ విలువలను అలవాటు చేయడమన్నారు. తద్వారా ఆ అలవాటు జీవితాంతం కొనసాగుతుందన్నారు.ఈ రోజులలో పిల్లలు డిజిటల్ పరికరాలపై అధికంగా మునిగిపోతున్నారని పేర్కొన్నారు.దీంతో చిన్న వయసులోనే ఊబకాయం,టైప్ 2 డయాబెటీస్ కు గురవుతున్నారని చెప్పారు. ఇలాంటి వేదిక వాళ్లకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించే అవకాశం కల్పిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా వెల్వర్స్డ్ సహ వ్యవస్థాపకుడు ఆదిత్య మాట్లాడుతూ ఒక స్పోర్ట్స్ న్యూట్రిషన్ బ్రాండ్గా భారతదేశంలో సహజ బాడీ బిల్డింగ్కి ఒక సమగ్ర ఎకోసిస్టమ్ను నిర్మించడానికి ఐసీఎన్తో భాగస్వామ్యం కలిగి ఉన్నామన్నారు.డెక్కన్ అప్రైజింగ్ 2025కు మేమే టైటిల్ స్పాన్సర్లు అన్నారు.ఐసీఎన్ పోటీలలోపాల్గొనేఅథ్లెట్ల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతోందన్నారు.



మా లక్ష్యం భారతదేశంలో సహజ బాడీ బిల్డింగ్ను సమగ్రంగా ప్రోత్సహించడం,ఈ రంగంలో దేశం గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందేలా చేయడమన్నారు.ఐసీఎన్ గురించి ఐసీఎన్ (ఐ కాంపిట్ నేచరల్)ను 1991లో ఆస్ట్రేలియాలో వేన్ మెక్డొనాల్డ్ స్థాపించారు.మాదకద్రవ్య రహిత ఫిట్నెస్,బాడీబిల్డింగ్కు ప్రపంచంలోనే అతిపెద్ద ఫెడరేషన్.ఇది ప్రస్తుతం 90కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుంది.30,000 మందికి పైగా అథ్లెట్ల సమాజాన్ని కలిగి ఉంది.'మాదకద్రవ్య రహిత పోటీలకు అంకితం' అనే నినాదంతో ఐసీఎన్ ఫిట్నెస్ మోడలింగ్,బాడీబిల్డింగ్లో న్యాయం,నిజాయితీ, అవకాశాలకు ప్రతీకగా నిలుస్తోంది.ఐసీఎన్ ఇండియా గురించి ఐసీఎన్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేచరల్ ఫిట్నెస్ ఫెడరేషన్లలో ఒకటి.ఇది ప్రస్తుతం బెంగళూరు, గోవా,హైదరాబాద్,ఢిల్లీ,ముంబై,చెన్నై,సూరత్ తదితర పట్టణాల్లో విస్తరించుకుంటోంది.ఫిట్నెస్ సంస్కృతిని మరింత విస్తృతంగా అందుబాటులోకి తేవడానికి మామ్స్ డివిజన్ వంటి ప్రత్యేక విభాగాలను ప్రవేశపెట్టింది.త్వరలోనే పిల్లల పోటీలు (కిడ్స్ కాంపిటిషన్స్)కూడాప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. టైటిల్ స్పాన్సర్ వెల్వర్స్డ్ గురించి భారతదేశంలో అగ్రగామి హెల్త్ అండ్ వెల్నెస్ బ్రాండ్ వెల్వర్స్డ్. ఇది మాదకద్రవ్య రహిత క్రీడలకు మద్దతు ఇస్తూ..ఐసీఎన్ తో భాగస్వామ్యంగా ఉంది.అథ్లెట్లకు వేదికపై,వేదిక వెలుపల మెరుగైన అనుభవాన్ని అందించడమే కాక తన 'మానవ సామర్థ్యాన్ని గరిష్ట స్థాయికి చేర్చడం' అనే లక్ష్యానికి అనుగుణంగా ఈ భాగస్వామ్యం కొనసాగుతోంది.

## నాణ్యత పరిమాణాలు పాటించకుండా నిర్మించిన
# 2ఎంఎల్ వాటర్ ట్యాంకర్ నిరుపయోగం



**కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన వాటర్ ట్యాంకర్ లీకేజీలతో ప్రజల నిరంధించని ఉండి ఎందుకు.?**

**ఈ వాటర్ ట్యాంకర్ ఉపయోగంలోకి వస్తే సగం కార్పొరేషన్కు నీళ్లు పుష్కలం.**

రాజేంద్రనగర్,ఆగస్టు 24 (నేటి శుభోదయ):కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన 2ఎంఎల్ వాటర్ ట్యాంకర్ లీకేజీల పేరుతో వృధాగా దర్శనమివ్వడంతో నీటి కోసం ప్రజలంతా అల్లాడుతున్నారని బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆల్ కాలనీస్ ఫెరిడేషన్ జనరల్ సక్రటరీ నరేంద్రబాబు హెచ్చరించారు.ఆదివారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్,గంధంగూడ, భైరాగీగూడ పరిధిలోగల పలు కాలనీల వాసులు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య పరిష్కారం కోసం ఏసిఎఫ్ బిజిఎంసి సభ్యులు ఈ ప్రాంతంలో నిర్మించి రెండు సంవత్సరాలుగా వాడుకలోకి రాకుండా వున్న వాటర్ ట్యాంక్,రిజర్వాయర్ ను సందర్శించడం జరిగిందన్నారు. కొత్తగా నిర్మించిన ఈ రిజర్వాయరు వాడుకలోకి రాకముందే,చాలా ప్రదేశాలలో వాటర్ లీకు అవడం చూసి అందరు కంగుతిన్నారు. పెరిగిన నీటి వినియోగం వల్ల రోజువారీ అవసరాలకు సరపడ నీరు అందాక కాలనీవాసులు చాలా ఇబ్బంది పడుతున్నారు.ఈ సమస్యను ఆదిగమించడానికి వెంటనే కొత్త వాటర్ ట్యాంక్,రిజర్వయారులను వినియోగంలోకి తీసుకురావాలని వర్క్స్ జనరల్ మేనేజర్ కు ఏసిఎఫ్ సభ్యులు తెలిపారు.ఈ వాటర్ ట్యాంకులు వినియోగం లోకి తీసుకురాకపోతే,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని,పెద్ద ఎత్తున ఆల్ కాలనీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని, తెలుపడం జరిగిందన్నారు.ఈ వాటర్ ట్యాంక్ లకు తగు రేపైర్లు చేయించి ఈ సమస్యను 20 రోజులలో పరిష్కరిస్తామని వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ పీసరి వినయ్ రెడ్డి,జనరల్ సక్రటరీ నరేంద్రబాబు,తిరుమల హిల్స్ కాలనీ వంశీ,డిడి కాలనీ శశిదర్ రెడ్డి,యాదయ్య నగర్ ప్రెసిడెంట్ నరసింహ,వినాయకనగర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,కిష్టారెడ్డి కాలనీ ప్రెసిడెంట్ చారి,ప్రశాంతినగర్ విజయ్ పద్మనాభం,ఫీలగుడ్ హోమ్స్ హేమశేఖర్ లు తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులను పట్టించుకున్న నాయకులే లేరు!...
### మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి,!



వి.ఆర్.పురం, ఆగస్టు 24(నేటి శుభోదయ ప్రతినిధి): వరద బాధితులను పట్టించుకున్న నాయకులే లేరని,అరకేజీ కంది పప్పు,కేజీ ఉల్లిపాయలు ఇచ్చి చేతులు దులుపు కున్నారని, గ్రామాల్లోఎక్కడ చూచినా నిర్వాసితుల కష్టాలు,అడుగడున సమస్యలు, నిర్వాసితులను పట్టించుకున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు,లేరని మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి, ఆరోపించారు. ఆదివారం వరరామచంద్రాపురం మండలంలో వడ్డిగూడెం, రాజుపేట,శ్రీరామగిరి, అంబేద్కర్ కాలనీ,లో విస్తృతంగా పర్యటన చేశారు.ప్రజలు కష్టాలు చెప్పుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు.కష్టాలు చెప్పుకున్నారు. మంచి రోజులు వస్తాయని ఎవ్వరూ నిరుత్సాహానికి లోనుకావద్దని ధర్మాన్ని నమ్ముకుందాం,కలిసి పని చేద్దాం, మళ్ళీ పూర్వవైభవం వైపు అడుగులు వేద్దామని రాజుపేట, శ్రీరామగిరి, వడ్డిగూడెం, అంబేద్కర్ కాలనీ గ్రామస్తులకు సూచించారు.మీకు మీ కుటుంబాలకు వై.సి.పి, పార్టీ ఎప్పుడూ అండగానే ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం కష్టాల్లో ఉన్నాం! ఏదో ఒకరోజు మనరోజు ఔతుంది. అంటూ ప్రజలను ఓదార్చుతూ పర్యటన సాగించారు.



# పాలకులారా....!
# హిందుత్వంపై ఎందుకీ కక్ష
### పండగలపై ఎందుకీ ఆంక్షలు
### హిందూ పరిరక్షణ సమితి సభ్యుడు శీలం కృష్ణారెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచంలో హిందువులు ఉన్న ఏకైక దేశం భారతదేశం. అటువంటి భారతదేశంలో మరి మరి ఏ మతస్తులకు లేని ఆంక్షలు హిందువుల పండుగలపైనే ఎందుకు అని హిందూ పరిరక్షణ సమితి సభ్యులు శీలం కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. హిందుత్వం పరిరక్షణలో భాగంగా గంపలగూడెం మండలం,నెమలి గ్రామంలో కొలువై ఉన్న వేణుగోపాలస్వామి ఆలయం నుంచి తిరుమల తిరుపతికి పాదయాత్రగా బయలుదేరిన వారు మాట్లాడుతూ భగవత్ తత్వానికి తలమానికంగా ఎన్నో వేదాలు,ఉపనిషత్తులు వంటి మహోన్నత పవిత్ర గ్రంధాలకు పుట్టినిల్లు మన భరతావని అని ఆయన అన్నారు.హిందూ ధర్మం భారతదేశంలో జన్మించిన ఒక ఆధ్యాత్మిక సంప్రదాయమని,దీన్నే సనాతన ధర్మం అని కూడా అంటారన్నారు. ప్రపంచంలోనే అన్నిటికన్నా ప్రాచీనమైనది భిన్న విశ్వాసాల కలయిక హిందుత్వమని అన్నారు. ఇటువంటి హిందూదేశంలో ఇతర మతస్తులు స్వస్థత మహాసభలు, బక్రీద్ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా యదేచ్ఛగా పండుగలు జరుపుకుంటున్న పట్టించుకోని ప్రభుత్వాలు హిందువుల పండగల విషయం వచ్చేసరికి అనేక ఆంక్షలు విధించి,స్వచ్ఛందంగా పండగలు చేసుకునే వీలు లేకుండా పర్మిషన్ల పేరుతో వేధిస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని దుయ్యపట్టారు.ఇకనైనా ప్రభుత్వాలు హిందుత్వంపై కక్ష సాధింపు చర్యలను మానుకొని స్వచ్ఛందంగా ప్రజలు పండుగ చేసుకునే విధంగా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంటగూడూరు వెంకటకృష్ణారెడ్డి,గూడూరు కృష్ణారెడ్డి,ముక్కర కృష్ణారెడ్డి, ఎర్రమల కృష్ణారెడ్డి ,గరిడేపల్లి నాగరాజు,సామల గోపాల్ రెడ్డి, తల్లాడ సత్యం ,శ్రీరామ్,రాజేష్ బాలకృష్ణ ఉన్నారు.



## మంత్రి ప్రగడ శ్రీనివాసరావుకు
## జాతీయ ఉత్తమ కథా రచయిత పురస్కారం



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: నగరానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త మంత్రి ప్రగడ శ్రీనివాసరావుకు ఆదివారం బి వి కే భవన్ లో జరిగిన సాహిత్య పురస్కారాల ప్రదానోత్సవం లో జాతీయ ఉత్తమ కథా రచయిత పురస్కారం లభించింది. వురిమళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సాహితీ సంబురంలో శ్రీనివాసరావుకు వురిమళ్ల శ్రీరాములు స్మారక కథ రచనల పోటీలో ఉత్తమ పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని వురిమళ్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ వురుమళ్ల సునంద, బోగోజు ఉపేందర్ రావు , జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు, ప్రముఖ సాహితీవేత్త మాల్య శ్రీ, విద్యావేత్త రవిమారుత్ చేతులమీదుగా సాహితీ పురస్కారాన్ని అందుకున్నారు. ఇప్పటివరకు వివిధ సాహితీ సంస్థలు నిర్వహించిన కథల పోటీలలో మంత్రి ప్రగడ శ్రీనివాసరావు పలు జాతీయ, రాష్ట్రస్థాయి సాహితీ పురస్కారాలను సొంతం చేసుకున్నారు.



# రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అమలు

**- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు 57వ డివిజన్ లో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర



రావు అన్నారు. మంత్రి తుమ్మల ఆదివారం ఖమ్మం 57వ డివిజన్



రమణ గుట్ట ప్రాంతంలో 2 కోట్ల 36 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 57వ డివిజన్ ప్రాంతంలో పేదలు ఎక్కువ ఉన్నారని స్థానిక నాయకులు కోరగా ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను అధికంగా ఇక్కడ కేటాయించడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో 2000 ఇండ్లు మంజూరు చేస్తే కేవలం 57వ డివిజన్ పరిధిలో 200 పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సాధ్యం ఉన్నంత వరకు కృషి చేస్తామని అన్నారు. రాజకీయాలకతీతంగా నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా చూడాలని, డివిజన్ లో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, ఒకసారి చేసిన అభివృద్ధి పని పది కాలాల పాటు నిలిచి పోవాలని అన్నారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని, వర్షాకాలం ముగిసిన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను పేదల ఇంటి వద్దకు వెళ్లి అందించాలని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ పేదల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి తుమ్మల కృషి ఫలితంగా 230 మంది లబ్ధిదారులకు 57వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం సరఫరా, రేషన్ కార్డులను జారీ చేశామని అన్నారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, ఇండోర్ పట్టణంలో పాటిస్తున్న పారిశుధ్య చర్యలను మన ఖమ్మం నగరంలో కూడా అమలు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. మురుగు కాల్వలలో ప్లాస్టిక్ కవర్లు పడేయవద్దని అన్నారు. అనంతరం మంత్రి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ స్వగృహ “జలజ” టౌన్ షిప్ ప్రాజెక్టు విక్రయం

**ఉద్యోగ, సహకార సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలకు చక్కటి అవకాశం అందుబాటులోని ధరల్లో మధ్యతరగతి ప్రజలకు ఇంటి వసతి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ పోలేపల్లిలోని అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును ఉన్నది ఉన్నట్లుగా ప్రాతిపదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.



వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో “జలజ” టౌన్ షిప్ పేరుతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. నిర్మాణానికి అయిన ఖర్చుతోనే ఈ బహుళ అంతస్తుల సముదాయంతో ఉన్న



ప్రాజెక్టు మొత్తాన్ని లాటరీ ద్వారా కేటాయించ నున్నారు. వివిధ సహకార సంఘాలు, ఉద్యోగ సంఘాలు, బిల్డర్లు, డెవలపర్లు, జాయింట్ వెంచర్లు ఇలా గ్రూప్ హౌసింగ్ పథకాలపై ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఇందుకోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ జూలై 22 వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబరు 8 వ తేదీన లాటరీ విధానంలో కేటాయించనున్నారు. దీంతో ఈ ప్రాజెక్టును గురించి తెలుసు కునేందుకు పలు సంఘాల ప్రతినిధులు ఇతరులు అనేక మంది వస్తున్నారు. సుమారు 9.22 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టులో నాణ్యతా ప్రమాణాలతో నిర్మించిన ఎనిమిది బ్లాకులు, తొమ్మిది ఫ్లోర్లు ఉన్నాయి. ఒక్కో ఫ్లోర్ లో 8 ఫ్లాట్లతో ప్రాజెక్టు మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నాయి. వీటి పనులు వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయి. ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా 60 అడుగుల అప్రోచ్ రోడ్డు మంజూరై పనులు కొనసాగ తుండటమే కాకుండా, మున్నేరు నదికి సమీపంలో ఉండటం ప్రత్యక ఆకర్షణతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ప్రాజెక్టు ప్రత్యేకతలని అధికారులు వివరించారు. మంచి వసతులతో మధ్యతరగతి ప్రజలకు, ముఖ్యంగా వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో, నిర్మాణానికి అయిన ఖర్చును మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటూ చదరపు అడుగు ధరను రూ.1150 మాత్రమే నిర్ణయించామని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం తెలిపారు. ఖమ్మం నగరానికి పశ్చిమ వైపున ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని, అంతే కాకుండా కొత్తగా ఏదులాపురం మున్సిపాలిటీగా మారడంతో, పురోభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఖమ్మం లోని వివిధ ఉద్యోగ సంఘాలు, సహకార సంఘాలు, ఇతరత్రా స్వచ్ఛంధ సంస్థలు ప్రభుత్వం నామమాత్రపు ధరతోనే అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ టౌన్ షిప్ లో మౌలిక వసతుల కల్పన కూడా జరుగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే కొన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వీటిపై ఆసక్తి కనపరుస్తూ ప్రాజెక్టు ప్రాంగణంలోనే సమావేశం కూడా నిర్వహించు కున్నారని తెలిపారు. ఇక్కడి భూములు, నిర్మించిన భవనాలపై ఎటువంటి అపోహలు వద్దని మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పూర్తి పారదర్శకంగా లాటరీ ద్వారానే కేటాయింపులు చేస్తామన్నారు.

# శ్రీరంగం ఆధ్వర్యంలో అన్నదానం విజయ వంతం

హైదరాబాద్, నేటి శుభోదయ ::: అమావాస్య సందర్భంగా స్వర్గీయ శ్రీరంగం చక్రపాణి, శ్రీరంగం రాజమ్మ, శ్రీరంగం రంగారావు ను స్మరించుకుంటూ 150 మంది అభాగ్యులకు విశేష అన్నదాన



కార్యక్రమాన్ని ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలోని 150 మందికి విశేష అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి అభాగ్యుల ఆకలిని తీర్చిన వారి కుటుంబ సభ్యులు శ్రీరంగం నాగేశ్వరరావు, సత్యవతి లకు ధన్యవాదాలు తెలిపారు. స్వర్గీయ శ్రీరంగం చక్రపాణి, శ్రీరంగం రాజమ్మ, శ్రీరంగం రంగారావు ల పవిత్రాత్మకు శాంతి చేకూరలని ఆశ్రమం తరుపున ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాము అని తెలిపారు.

అన్నదాత సుఖీభవ దయచేసి ఆశ్రమాన్ని సందర్శించండి.

నచ్చితేనే సహాయం అందించండి నిర్వాహకులు తెలిపారు.



అన్నం పరబ్రహ్మ స్వరూపం. అన్ని దానాలకన్న అన్నదానం మిన్న అని తెలిపారు. ఫ్రెండ్స్ ప్రస్తుతం మన మాతృదేవోభవ మానసిక



వికలాంగుల అనాధ ఆశ్రమంలో మతిస్థిమితం కోల్పోయిన 150



మంది అభాగ్యులున్నారు. మీ పుట్టినరోజులు, పెళ్లి రోజులు, మరేదైనా మీ ఇంట్లో శుభాకార్యము లుంటే మన మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో జరుపుకోండి. వీరికి మీరు ఒక్కపూట అన్నదానం చేసి వీరి ఆకలిని తీర్చండి. మన ఆశ్రమానికి సహాయం చేయాలనుకున్న దాతలేవరైనా మానవతా దృక్పథంతో స్పందించి మన ఆశ్రమంలోని 150 మంది అభాగ్యులు అనాధలు, వికలాంగులకు రేషన్ గానీ, నిత్యావసర సరుకులు గానీ, కూరగాయలు గానీ, మీకు తోచినంతలో ఆశ్రమానికి దయచేసి హెల్ప్ చేయండి నిర్వాహకులు తెలిపారు. మాతృదేవోభవ అనాధ ఆశ్రమం, డిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర, నాదర్గుల్ గ్రామం, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 501510. సెల్ నెం : 9347513830, గూగుల్ పే అండ్ ఫోన్ పే 7997919365 కు సహాయం చేయాలని కోరారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు!..



వి.ఆర్.పురం, ఆగస్టు 24(నేటి శుభోదయ ప్రతినిధి)వరద బాధితులకు, ఆదివారం రామవరం గ్రామపంచాయతీలో చోపల్లి,రామవరం, రామవరంపాడు, సోములగూడెం, శబరిరాయి గూడెం, కోప్పల్లి, అడవి వెంకన్నగూడెం, గ్రామాలలో వరద బాధితులకు స్థానిక సర్పంచ్. కారం బుచ్చమ్మ , ఎం.పి.పి, కారం లక్ష్మీ, గ చేతులమీదుగా నిత్యవసర సరుకులు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, కందిపప్పు,మంచి నూనె, చేతులు మీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓ ,సచివాలయం సిబ్బంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, గ్రామపంచాయతీలో గల రాజకీయ నాయకులు గ్రామపెద్దలు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.



## బిజెపి సీనియర్ నాయకులు
## తోకల శ్రీశైలం రెడ్డి జన్మదిన వేడుకల్లో పలువురు



రాజేంద్రనగర్,ఆగస్టు24 (నేటి శుభోదయ):భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,పెద్దలు తోకల శ్రీశైలం రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డితో కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్ని స్వీట్ తినిపించిశాలువాతో సత్కరించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భగవంతుని చల్లని ఆశీస్సులు దీవెనలతో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని,ఎల్లప్పుడూ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించడం జరిగిందన్నారు.




DTCP APPROVED LAYOUT
A.S.R. VRUKSHAM INFRA DEVELOPERS
నమ్మకం
నాణ్యత
భవిష్యత్
A.S.R.
వృక్షం ఇన్‌ఫ్రా డెవలపర్స్
TLP No. 27/2024/H
శ్రీ బాల ఉగ్ర నరసింహ రెసిడెన్సీ
ఇండ్ల స్థలములు మరియు ఇండ్లు
ఎర్రవరం, కోదాడ, సూర్యాపేట జిల్లా.
శుభాకాంక్షలతో...
PULICHINTALA VIHAAR
పులిచింతల
పులిచింతల
రివర్ & రిసార్ట్స్
మఠంపల్లి చింతలపాలెం మండలం, సూర్యాపేట జిల్లా.
A.S.R .
VRUKSHAM IN
Flat No. 65, 1st Floor, Behind P
Road No.4, Mamatha Nagar, Nagole, Hyd - 68.
Email : vriksham45@gmail.com

# కాస్త పట్టించుకోండి

## ఎంత కష్టమొచ్చింది? పోలవరం త్యాగధనులకు!



వి.ఆర్.పురం, ఆగస్టు 24(నేటి శుభోదయ ప్రతినిధి)ఎంత కష్టమొచ్చింది పోలవరం త్యాగధనులకు కాస్త పట్టించుకోండి అని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం, మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి, తీవ్ర విమర్శలు చేశారు.ఆదివారం, మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో! గోదావరి వరద ప్రభావిత బాధితులను కలుసుకొని,వరదల కారణంగా ప్రజలు పడుతున్న బాధలు,కష్టాలు స్వయంగా అడిగి తెలుసుకొని అధికారులతో మాట్లాడి అన్ని సౌకర్యాలు అందేలా చూస్తాంఅని చెప్పారు. మీకు ఎప్పుడూ అండగా ఉంటామని, వివరించారు. ఈ కార్యక్రమంలో కూనవరం మండల పార్టీ ప్రెసిడెంట్ గారు ఆలూరు కోటేశ్వరరావు, జడ్పిటిసి గుజ్జ బాబువిజయ, ఎం.పి.పి. పాయం రంగమ్మ , బీసీ సెల్ అధ్యక్షులు మర్యాదాసు,చింతూరు జడ్పిటిసి మురళి , చింతూరు పార్టీ ప్రెసిడెంట్ రామలింగారెడ్డి , చింతూరు వైస్ ఎం.పి.పి, చిన్ని, వి.ఆర్.పురం, పార్టీ ప్రెసిడెంట్ సత్తిబాబు, వైస్ ఎంపీపీ గౌతం, భవాని,మాచర్ల గంగయ్య ,నోముల కొండలరావు , ముప్పిన శెట్టి శ్రీనివాస్, బొడ్డు సత్యనారాయణ, చిక్కాల బాలకృష్ణ,(బాలు) కాంతారావు, చినరాజరావు,కడుపు బాలు ,గంగాధర్ , దివాకర్ , సున్నం అభిరామ్ , సునీత వీర్రాజు, వెంకటేష్ , పాపారావు, మోహన్ రావు , వీర్రాజు , అనంతలక్ష్మి, ఎంపీటీసీ పూర్ణ , వీర్రాజు, పార్వతి , నరేష్ ,జయరాజు, రాజపేట ఎంపీటీసీ శారద , ఎంపీటీసీ విజయలక్ష్మి, సర్పంచ్ నరసమ్మ, పిట్ట రామారావు ,రేవు బాలరాజు , వెంగళరావు , కాంతారావు, కోటం సత్యనారాయణ , చిరకు హరినాథ్ , నందికొండ సత్యనారాయణ, చిలకం లక్ష్మణరావు , సూరం రాము, కడుపు బాలు, పార్వతి మరియు,నాయకులు కార్యకర్తలు ,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

నేటి శుభోదయ 24 ఆగస్టు పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీలు పరిష్కారం కాకపోతే, ఆ వివరాలను తెలుసుకునేందుకు మీ కోసం కాల్ సెంటర్ 1100కు కాల్ చేయవచ్చని కలెక్టర్ పి. అరుణ్ బాబు సూచించారు. mekosam.ap.gov.inవెబ్సైట్లో కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# జన్మదిన శుభాకాంక్షలు





రాష్ట్ర మాజీ మంత్రి కాపు కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు మీ కొంజేటి నాగశ్రీను రాయల్ జనసేన పార్టీ సమన్వయకర్త వినుకొండ నియోజకవర్గం

# మైలార్‌దేవ్‌పల్లి కాటేదాన్ ప్లైవుడ్ గోడౌన్‌లో భారీ అగ్నిప్రమాదం



రాజేంద్రనగర్,ఆగస్టు 24(నేటి శుభోదయ):మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కాటేదాన్ ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది.ఒక ప్లైవుడ్ గోడౌన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగింది.కోళ్లు మేకలు చనిపోయాయి..ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ఘటన జరిగి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నారు.ఈ అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని,అయితే గోడౌన్‌లో ఉన్న లక్షల విలువైన సామాగ్రి కాలి బూడిదైనట్లు తెలుస్తోంది.పోలీసులు,అగ్నిమాపక శాఖ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## వామపక్ష భావాలతో ప్రజల పక్షాన నిలిచిన

# గొప్ప నేత సురవరం సుధాకర్ రెడ్డి

### పాలమూరు గడ్డ నుంచి దేశ రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నేత

### సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశ రాజకీయాలకు తీరనిలోటు

### ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాం:మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్



షాద్ నగర్,ఆగస్టు 24(నేటి శుభోదయ):వామపక్ష భావాలతో పేద ప్రజల పక్షాన నుంచి,వారి బాగుకోసం పనిచేసిన గొప్ప నేత సురవరం సుధాకర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు.పాలమూరు జిల్లాకు చెందిన సురవరం సుధాకర్ రెడ్డి మొదటినుంచి వామపక్ష భావాలతో ప్రజల పక్షాన నిలిచారని,అఖిల భారత విద్యార్థి పరిషత్ ద్వారా పేద విద్యార్థుల కోసం పని చేశారని గుర్తు చేశారు.రెండు పర్యాయాలు ఎంపీగా,సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శిగా విధులు నిర్వహించి దేశ రాజకీయాలలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని చెప్పారు.ఆయన మృతి దేశ రాజకీయాలకు తీరనిలోటని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

# ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా సుదర్శన్

## సత్కరించిన చైర్మన్ గంప నాగేశ్వరరావు



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామానికి చెందిన కల్లెపల్లి సుదర్శన్ ఎంపిక అయ్యారు. సికింద్రాబాద్ లో ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం(స్టేజ్ పై నిలబడి ప్రసంగం చేసే నైపుణ్యం) వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి శిక్షణ పొందిన 40 మంది హాజరయ్యారు.అందులో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతిభను కనబరిచిన కల్లెపల్లి సుదర్శన్ ను ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ గా ఎంపిక చేసినట్లు సుదర్శన్ తెలిపారు.ఈ సందర్భంగా ఇంఫ్యాక్ట్ చైర్మన్ గంప నాగేశ్వరరావు కల్లెపల్లి సుదర్శన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంఫ్యాక్ట్ ఇంటర్నేషనల్ ఆది గ్రూప్ ఆదినారాయణ రెడ్డి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ నామ్ చోర్ చేసింది సోనియా కుటుంబం - అర్బన్ ఎమ్మెల్యే




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 24(నేటి శుభోదయ): భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన జరిగిన పత్రిక సమావేశంలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు... దేశంలో బిజెపి మోదీ 11 ఏండ్ల సూపరిపాలన భరించలేక రాహుల్ గాంధీ రాష్ట్రంలో ఇచ్చిన గ్యారంటీలు,హామీలు అమలు చేయ చేతకాక రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుతోవ పట్టించడానికి కేంద్రప్రభుత్వాన్ని బద్నామ్ చేయాలనీ చూస్తున్నారని మండిపడ్డారు.రాహుల్ గాంధీ ఓటు చోర్ అని డ్రామాలు చేస్తుండని ఓటు చోర్ కాదు ఇటలీ నుండి వచ్చి గాంధీ పేరును చోర్ చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు.రాహుల్,ప్రియాంక లు ఎంపిలుగా రేవంత్ ముఖ్యమంత్రిగా గెలిసారు ఓటు చోర్ జరిగిఉందని కాంగ్రెస్ భావిస్తే తక్షణమే రాజీనామా చేసి గెలిసి వాళ్ళ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేసారు.మన ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడితే ఎన్నికల ముందు దేశంలోనే అతిపెద్ద కుంభకోణం కాళేశ్వరం అని గగ్గోలు పెట్టి ఇప్పుడు దోషులను ఎందుకు ఇంతవరకు శిక్షించలేదని ప్రశ్నించారు.కెసిఆర్,బి ఆర్ ఎస్ అవినీతి నాయకులను కాపాడటానికి రేవంత్ ప్రయత్నం చేస్తున్నాడని తెలంగాణ సమాజానికి అర్థం ఐతుందని అన్నారు.ఫోన్ టాపింగ్,కరెంటు కొనుగోలు కుంభకోణం,కాళేశ్వరం కుంభకోణంలో దోషులను శిక్షించడం ప్రభుత్వానికి చేత కాకపోతే సిబిఐకి అప్పగించాలని డిమాండ్ చేసారు.బీసీ సమాజం పైన తెగ ప్రేమ ఉన్నట్లు నటిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎన్నికలో ఒక బీసీ బిడ్డను ఎందుకు నిలబెట్టలేకపోయిదో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. తెలంగాణలో కొత్తగా మార్వాడి గో బ్యాక్ అని అల్లర్లు చేసే కుట్ర జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో సమాధానం చెప్పాలన్నారు.ప్రభుత్వం స్పందించకపోతే వెనుక కాంగ్రెస్ హస్తం ఉన్నట్లు ప్రజలకు అనుమానం వస్తుందని అన్నారు.హిందువులను విడతీసె కుట్ర జరుగుతుందని దీనిని హిందువులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.సెక్యూలర్ వాదులకు దమ్ముంటే రోహింగ్యల గో బ్యాక్ కు ఉద్యమం చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పైన విశ్వసం కోల్పోయిన తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధం అవుతున్నారని తెలియజేసారు.బిజెపి కార్యకర్తల్లో,నాయకుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడానికి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు రేపు ఇందూర్ జిల్లాకు విచేస్తున్నారని కావున బిజెపి కార్యకర్త కుటుంబ సభ్యులు అందరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ పసుపుబోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి,బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పోతంకర్ లక్ష్మీనారాయణ,జిల్లా నాయకులు మండల అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నడి బొడ్డులో కొత్తతరం దండా

### మార్కెట్లో ఒకే వర్గానిదే అధిపత్యం
### ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
### నిద్ర మత్తులో ఖమ్మం కార్పొరేషన్, వ్యవసాయ శాఖ అధికారులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నడి బొడ్డులో కొత్త తరం దందా యదేచ్ఛగా కొనసాగుతున్న పట్టించుకోనే నాధుడే కనిపించడం లేదనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఒకే వర్గానిదే అధిపత్యం కొనసాగుతున్న అనిశ్చితి ఏర్పడింది. నిత్యం ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.



నిద్ర మత్తులో ఖమ్మం కార్పొరేషన్, వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు మరి. ఖమ్మం నగరంలో గల 44వ డివిజన్‌లో అరాచక రాజ్యం మేలుతోంది. ఐదు కుటుంబాల దోపిడీ మాఫియా డాన్ లు గా ఏర్పడి దందా చేస్తున్న వైనం ఆలస్యంగా



వెలుగులోకి వస్తుంది. పేదల జీవనోపాధి ఊబిలో గత హామీలు గాల్లో కలిసాయా అంటే అవును అనే సమాధానం వినిపిస్తోంది. ఖమ్మం నగరంలో గల 44వ డివిజన్ వీధి వ్యాపారుల ప్రాంగణం లో ఐదు కుటుంబాల గుండెల్లో బందీ అయిన సంఘటన చోటు చేసుకుంది. ఓ వర్గం పేరుతోఈ కుటుంబాలు, వారి బంధువులు అక్రమంగా ఆధిపత్యం చలాయిస్తూ, పేద వ్యాపారుల గొంతు నొక్కి, ఇష్టారాజ్యంగా వ్యాపారం సాగిస్తున్నారని ఆగ్రహ జ్వాలలు రగులుతున్నాయి. 2020లో గత ప్రభుత్వం 60 లైసెన్సులు మంజూరు చేస్తామన్న హామీ గాలిలో కలిసిపోయి, పేదల హక్కులు



కొల్లగొట్టబడ్డాయని వీధి వ్యాపారులు రోషంతో రగిలిపోతూ, తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ దోపిడీ రాజ్యం ఎవరి ఆశీస్సులతో



అని ప్రశ్నిస్తూ, ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహ గర్జనలు వినిపిస్తున్నారు.

**ఆంధ్రా బంధువుల దందా అక్రమ షాపుల ఆట**

2020 ఆగస్టు 27న 60 లైసెన్సులుమంజూరైనా, అవి అసలైన పేదలకు అందకుండా గుండెల్లో దాచేశారని వ్యాపారులు



చెబుతున్నారు. ఆకాశమే తలక్రిందైనట్లు ఆరోపిస్తున్నారు. 100 మందికి పైగాలైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తుండగా, ఆంధ్రా నుంచి బంధువులను తెచ్చిషాపులను అక్రమంగా ఆక్రమించారని గగ్గోలు పెడుతున్నారు. ఈ మాఫియా రాజ్యం కారణంగా స్థానిక పేద వ్యాపారులు రోడ్డున పడి రోదిస్తున్నారు. మంత్రి తుమ్మల తక్షణమే జోక్యం చేసుకోవాలని, డ్రా పద్ధతిలోషాపులు కేటాయించి, ఎస్సీ, ఎస్టీ,



బీసీ, మైనారిటీ, వికలాంగులకున్యాయం చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు.

**కార్పొరేషన్ ఖజానా ఖాళీ ఎవరు బాధ్యులు?**

గత 5 సంవత్సరాలుగా వీధి వ్యాపారుల ప్రాంగణం నుంచి ఖమ్మం నగర పాలక సంస్థ కు ఒక్క రూపాయి ఆదాయం లేదు. ఈ దోపిడీ ఎవరి సౌజన్యంతో? అని ప్రశ్నిస్తున్న వ్యాపారులు, ప్రతి షాపుకు రెంటు నిర్ణయించి, మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచాలని గర్జిస్తున్నారు. ఆధార్, రేషన్ కార్డులను పరిగణనలోకి తీసుకుని లైసెన్సులు మంజూరు చేయాలని, వ్యవసాయ మార్కెట్ ధరలకేఅమ్మకాలు జరగాలని గట్టిగా కోరుతున్నారు. ధరల పట్టికను ప్రాంగణంలో ప్రదర్శించాలని, ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేశారు.

**గొడవలు, ఫిర్యాదుల సునామీ**

గతంలో వ్యాపారులు, కొనుగోలుదారుల మధ్యగొడవలు, టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుల సునామీ నమోదైనా, ఈ అరాచకం ఆగడం లేదు. ఐదు కుటుంబాల దోపిడీ మాఫియా కారణంగా పేదల జీవనోపాధి ఊబిలో కూరుకుపోయిందని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తామని వీధి వ్యాపారులు హెచ్చరికలు జారీ చేశారు. మంత్రి తుమ్మల స్పందించకపోతే, పేదల గొంతు గర్జనగా మారుతుందనిగట్టిగా చెబుతున్నారు.

**ప్రభుత్వం నిద్రపోతోందా?**

ఈ అవినీతి రాజ్యాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం ఏం చేయబోతోంది? పేదల గొంతుకు న్యాయం జరుగుతుందా? లేక హామీలు మరోసారి కాగితాలకే పరిమితమవుతాయా? ఖమ్మం ప్రజలు మంత్రి తుమ్మల నుంచి తక్షణ స్పందనకోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. పేదల ఆక్రందనలు ఎప్పుడు వినిపిస్తాయి అని ప్రశ్నిస్తున్నారు.

# అయ్యవారిపల్లి రోడ్డుకు మరమ్మతులు

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో రోడ్డుకు మరమత్తులు చేయించిన బీఆర్ఎస్ నేత భీమారం వీరేశం

### సంతోషం వ్యక్తం చేసిన గ్రామాల ప్రజలు





షాద్ నగర్,ఆగస్టు 24(నేటి శుభోదయ):ఇటీవల కాలంలో భారీ వర్షాలకు కోతకు గురైన అయ్యవారిపల్లి వాగు రోడు ను మాజీ ఎమ్మెల్యే



వై.అంజయ్య యాదవ్ సహకారంతో బీఆర్ఎస్ నాయకుడు భీమారం వీరేశం మరమత్తులు చేయించారు.టిప్పర్ల ద్వారా మట్టిని తరలించి రోడ్డును చదును చేశారు.వాహనాల రాకపోకలకు అనువుగా రోడ్డును బాగు చేసి గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.కోతకు గురైన రోడ్డును స్వచ్ఛందంగా,సొంత నిధులతో బీఆర్ఎస్ నేతలు రోడ్డును బాగు చేయడం పట్ల అయ్యవారిపల్లి,చించోడు,భీమారం,దేపల్లి,ఉప్పరిగడ్డ తదితర గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# వినాయక చవితి అప్డేట్

## ప్రభుత్వం కీలక నిర్ణయం..గణేష్ మండపాలకు ఫ్రీ కరెంట్




రాజేంద్ర నగర్,ఆగస్టు24 (నేటి శుభోదయ): తెలంగాణలో గణేష్ మండపాల నిర్వాహకులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది.వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు,దసరా సందర్భంగా ఏర్పాటు చేసే దుర్గా మాత మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.మండపాలను తాత్కాలికంగా మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని,విద్యుత్,అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు పోలీసులు ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.మండపాల వద్ద ఇసుక సంచులు,నీటి డ్రమ్ములు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు.పీవోపీ విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలను పెట్టి పర్యావరణానికి పరిరక్షణకు కృషి చేయాలన్నారు.నిమజ్జన చివరి రోజున రద్దీని తగ్గించేందుకు మూడు లేదా 5,7రోజున నిమజ్జనం చేసుకునే విధంగా ప్లాన్ చేసుకోవాలన్నారు.ఫిట్ నెస్ ఉన్న వాహనాలను మాత్రమే నిమజ్జనానికి ఉపయోగించాలన్నారు.ముందస్తు అనుమతులతో మాత్రమే సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని,డీజేలకు అనుమతి లేదన్నారు.మతపరమైన ప్రదేశాల వద్ద జెండాలు,పోస్టర్లు,బ్యానర్లు ఉంచకూడదని,రద్దీగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్ లు నిషేధమని స్పష్టం చేశారు.విరాళాలు స్వచ్ఛందంగా మాత్రమే తీసుకోవాలన్నారు.అలాగే మండలాల వద్ద మద్యం సేవించడం,జూదం వంటి ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.10వ రోజు నిమజ్జనంతో పాటు మిలాద్-ఉన్-నబీ ఉండడంతో శాంతిభద్రతలపై పోలీసు సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

# రిటైర్డ్ ఉద్యోగులు సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



ఏన్కూర్, నేటి శుభోదయం:: రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం ఎన్నికలను ఆదివారం ఏన్కూరు మండల కేంద్రంలోని నిర్వహించారు. ఎన్నికల్లో ఆవుల నరసయ్య మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా బన్సీలాల్, ఆర్థిక కార్యదర్శిగా బి .శేషయ్య, సహాయ అధ్యక్షులు చందూలాల్, సహాయ ఉపాధ్యక్షులు లక్ష్మీ సామ్రాజ్యం, ఉపాధ్యక్షులు ఆర్ బాలస్వామి, సహాయ కార్యదర్శిగా బాబురావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు రామకృష్ణ, ప్రచార కార్యదర్శి ఎన్ శివ లీల, జిల్లా కౌన్సిలర్ సిహెచ్ వెంకట నరసమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

## భక్తిమార్గంలో సమాజ సేవకు యువత ముందడుగు



పులిచెర్ల, ఆగష్టు 24,(నేటి శుభోదయ) :సమాజ సేవకు యువత ముందుకు వచ్చారు, అది భక్తి మార్గంలో చేయి చేయి కలిపి గణపతి విగ్రహాలను ఉచితంగా అందించేందుకు పుంగనూరు యువత శ్రీకారం చుట్టారు. ఈనెల 27వ తేదీ జరుగు వినాయక చవితి పండుగకు పుంగనూరు యువత 11 పుట్టల మట్టిని తెప్పించి, ఆ మట్టితో గజమాయము, గోమాయము, పసుపు, చందనం, వట్టివేర్లు, పచ్చ కర్పూరం, ఇలా 21 రకాల పుణ్య శుభ్ర ద్రవ్యాలతో అత్యంత ఫల దాయమైన వినాయక ప్రతిమలను తయారుచేసి వర్ణాలతో కూడిన రంగులను వేశారు. పుంగనూరు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు వినాయక ప్రతిమలను ఉచితంగా అందజేస్తామని యువశక్తి నిర్వాహకులు తెలిపారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకట ప్రసాద్ కుటుంబాన్ని
### పరామర్శించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: నిన్న రాత్రి పల్నాడు జిల్లా, వినుకొండ నియోజకవర్గం టి. అన్నవరం గ్రామంలో తెలుగుదేశం నాయకుల దాడిలో తీవ్రంగా గాయపడి గుంటూరు రమేష్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



నాయకుడు వెంకట ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ అంబటి మురళీకృష్ణ , గుంటూరు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త శ్రీమతి నూరి ఫాతిమా , తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ వనమా బాలవజ్రబాబు మరియు తదితరులు. డాక్టర్ని అడిగి వెంకటప్రసాద్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. వెంకట ప్రసాద్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు...

## క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



పులిచెర్ల, ఆగష్టు 24,(నేటి శుభోదయ) :క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. తిరుపతిలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం లో జరిగిన రాష్ట్రస్థాయి అమరావతి ఛాంపియన్ షిప్ క్రీడా పోటీలను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాప్ కార్యదర్శి గిరీష్,జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లారామచంద్ర రెడ్డి. శాప్ చైర్మన్ రవి నాయుడు, అధికారులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 19, 20 మున్సిపల్ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి
### చేవెళ్ల మున్సిపల్ నూతన కమిటీ ఎన్నిక
### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



చేవేళ్ల నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు 24: చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆదివారం నాడు మున్సిపల్ కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు నూతన కమిటీ ఎన్నుకున్నారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపల్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్, గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా కల్పించాలని మున్సిపల్ శాఖ అధికారులను డిమాండ్ చేశారు వచ్చేనెల 19, 20 తేదీలలో రంగారెడ్డి జిల్లాలోని తుర్కయంజాల్ లో జరగనున్న మున్సిపల్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం నూతన మున్సిపల్ కమిటీ ఎన్నుకున్నారు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు చేవెళ్ల మున్సిపల్ కమిటీ అధ్యక్షులుగా గంగారం నరేష్, ప్రధాన కార్యదర్శిగా చాకలి నరేష్ కోశాధికారిగా సిద్ధమ్మ ఉపాధ్యక్షులుగా దస్తగిరి, భాస్కర్, నరసింహులు సహాయ కార్యదర్శులుగా జనార్ధన్,అఫ్జల్, మహేందర్, కిష్టయ్య కమిటీ సభ్యులుగా మాణిక్యం, మల్లమ్మ, జంగమ్మ,అడివమ్మా, శివయ్య, శ్రీనివాస్‌లి ఎన్నుకున్నారు చేవెళ్ల మున్సిపల్ కార్మికులకు ఏ సమస్య ఉన్న సిఐటియు ఎర్రజెండా ముందుంటుందని ఆ సమస్య పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## కంకర గుంట ఆర్యూబిలో కల్వర్ట్ ఇనుప జాలీ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్న నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: ఆదివారం కంకర గుంట దగ్గర వాహనాల రాక పోకలను పరిశీలించి ఇనుపజాలీ పక్కకి జరిగి ఉండడం గమనించి మరమ్మత్తు చేయాలని డిఈఈని ఆదేశించిన కమిషనర్ అలాగే లైటింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని, నీరు నిల్వ కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహేష్ జిఎంసి ఎంఎల్ఓ

## జిల్లా వైద్యాధికారిగా డాక్టర్ రవి బాబు



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు : ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న ఐదుగురు.. వైద్యాధికారులకు జిల్లా లేప్రసి, ఎయిడ్స్,టిబి,అధికారులుగా ఉద్యోగోన్నతి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి జీవో జారీచేశారు. వీరిలో డాక్టర్ మొగిలి.రవిబాబు ఉన్నారు. వీరంతా ప్రస్తుతం సివిల్ అసి స్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్నారు.

## వీరికి ప్రమోదం - వారికి ప్రమాదం
### పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

# ప్రజలకు రాజ్యాంగం తెలిస్తే

రాథోడ్, బోనకల్ నేటి శుభోదయ, ఆగష్టు 24: రాజ్యాంగ విద్య ప్రజలకు అందిస్తే కొందరికి ప్రమోదంగా ఇంకొందరికి ప్రమాదంగా ఉంటోందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో రాజ్యాంగ అధ్యయనం - ఎవరికి ప్రమోదం? ఎవరికి



ప్రమాదం? అనే అంశంపై మాట్లాడారు. ప్రకృతి విధ్వంసం లేని, అందరికీ సమాన అవకాశాలు కల్పించే అభివృద్ధిని కోరుకునేవారు రాజ్యాంగాన్ని పరిరక్షించాలని పోరాడుతున్నారన్నారు. పౌరులకు హక్కులతో పాటు విధులను, బాధ్యతలపై అవగాహన కల్పిస్తే చైతన్యం



పెరిగి మెరుగైన సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. విద్యార్థులు, ప్రజలు, అధికారులు, పాలకులు, న్యాయకోవిదులు ... ఇలా అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగంపై అవగాహన పెంచుకుని రాజ్యాంగ విలువలను కాపాడుకోకపోతే దేశ మనుగడ ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రజాస్వామ్యం మెరుగుపడాలంటే ఓటు విలువను ప్రచారం చేయాలని ఎన్నికల సంఘం స్వతంత్రంగా రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలన్నారు. పెట్టుబడిదారులే నేరుగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికైతే చట్టాలు దుర్వినియోగం కావడమే కాకుండా కొత్త చట్టాలు వారికి అనుకూలంగా చేసుకుంటారన్నారు. ఈ పరిస్థితి విషమంగా తయారుకాకూడదంటే ప్రజలు చైతన్యం పెంచుకుని సరైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని సూచించారు. ఎవరైతే లాభాల వేటలో ప్రకృతి విధ్వంసం సృష్టిస్తారో, ఎవరైతే సమాజంలో అసమానతలు, మౌఢ్యం ఉండాలనుకుంటారో, అవినీతి, అరాచకాలు సృష్టిస్తారో, అధికార దుర్వినియోగానికి పాల్పడతారో వారు రాజ్యాంగ విలువలు ప్రజలకు తెలియకూడదని, ప్రజలు చైతన్యం కాకూడదని కోరుకుంటారన్నారు. ప్రజలు చైతన్యం పొందితే వారికి ప్రమాద ఘంటికలు మోగినట్లేనన్నారు. రాజ్యాంగం మౌళిక స్వరూపం మార్చే కుట్రలు, ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లే కుట్రపూరిత చట్టాలను తెచ్చే ప్రయత్నాలను ప్రజాస్వామిక వాదులు ప్రజల మద్దతుతో పోరాటాల ద్వారా తిప్పికొట్టాలన్నారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన స్టడీ సర్కిల్ లోఈరోజు స్టడీ సర్కిల్లో పాల్గొన్న వారి పేర్లు చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు,కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు,జొన్నలగడ్డ సునీత, ఎరగాని కృష్ణవేణి, చలమల హరి కిషన్ రావు, బొప్పాల రమేష్, బూర్గుల అప్పాచారి, గండు సైదులు, ఉప్పర శ్రీను, పిల్లలమర్రి వెంకట అప్పారావు, చేపూరి వెంకటేశ్వర్లు, బోయినపల్లి పున్నయ్య, షేక్.సిలార్, గుగులోతు నరేష్, పెద్దప్రోలు కోటేశ్వరరావు, తేనె వెంకటేశ్వర్లు , బి గోపి తదితరులు పాల్గొన్నారు.

## వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు చేతుల మీదుగా పంపిణీ చేసారు



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: ఈరోజు సూరేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పి ఏ సి సి), సూరేపల్లి నందు సూరేపల్లి ప్రాథమిక



వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని రైతులకు 2025-2026 సంవత్సరానికి గాను 17 మంది రైతులకు సీసీ మరియు వ్యవసాయ రుణాల క్రింద మొత్తం ?1,40,00,000/- (ఒక కోటి నలభై లక్షలు) రూపాయల చెక్కులను పోలిట్ బ్యూరో సభ్యులు- మంత్రివర్యులు వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేసారు.

# స్త్రీ శక్తికి అండగా..

### గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ బస్సులో శనివారం ప్రయాణించారు.



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: ఎమ్మెల్యే శ్రావణ్ గారితో కలిసి పెమ్మసాని బస్సు ప్రయాణం ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సాగిన ప్రయాణం గుంటూరు:"కూటమి ప్రభుత్వం ఇటీవలే ప్రారంభించిన "స్త్రీ శక్తి" పథకం ఉపయోగించుకుంటూ ఉచిత ప్రయాణం సాగిస్తున్న మహిళలతో కలిసి ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ , గ్రామీణ



అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ బస్సులో శనివారం ప్రయాణించారు. నియోజకవర్గంలోని లాం సెంటర్ నుంచి ప్రారంభమై తాడికొండ సెంటర్ వరకు సాగిన ఈ ప్రయాణంలో పెమ్మసాని గారు ప్రజలతో మమేకమయ్యారు. స్థానిక సమస్యలతో పాటు స్త్రీ శక్తి పథకం పై మహిళలకు ఉన్న అభిప్రాయాన్ని ఈ సందర్భంగా ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాడికొండ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.

## శ్రీ ముకేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు



పులిచెర్ల, ఆగష్టు 24,(నేటి శుభోదయ) : శ్రీకాళహస్తి వేదం రోడ్డు మార్గంలో వెలసిన శ్రీ ముకేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి గావించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు వేద పండితులు ఆలయ



ప్రధానార్చకులు .లక్ష్మీ నరసింహ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తాదాలకు అన్నప్రసాద వితరణ జరిపారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## ప్రైవేట్ పాఠశాల కు దీటుగా నడుస్తున్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల వేణుగోపాలనగర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: అత్యంత నిరుపేద పిల్లలు విద్యను అభ్యసిస్తున్న వేణుగోపాల నగర్ పాఠశాలలో అనేక సౌకర్యాలు, సదుపాయాలతో ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో విద్యాబోధన జరుగుతుందని, క్రమశిక్షణతో విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగుతుందని తెలిపారు. ప్రతినెల నాలుగవ శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించి విద్యార్థులలోని ప్రతిభను పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా వారానికి మూడు గుడ్లతో మంచి రుచికరమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందిస్తున్నామని, అదేవిధంగా మూడు రోజులు రాగిజావ అందజేయబడుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం పాఠశాలలో నిర్వహించి విద్యార్థుల అభివృద్ధికి దోహదం చేస్తామని, బడిబాట సందర్భంగా ప్రతి విద్యార్థి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చేశామని, పాఠశాలకు వచ్చిన ప్రతి విద్యార్థి ప్రతిరోజు హాజరయ్యే విధంగా, ప్రతినెల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిని చర్చించడం జరుగుతుంది అని తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలను ఇవ్వడం జరుగు తుందని ,అదేవిధంగా పోటీ పరీక్షలలో పాల్గొని గురుకులాల్లో సీట్లు పొందే విధంగా విద్యార్థులకు తగు సూచనలు చేయటం జరుగుతుందని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తోటి ఉపాధ్యాయురాలు జి జ్యోతి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ జి గోపి కుమారి, 55వ డివిజన్ కార్పొరేటర్ శ్రావణి ,అదేవిధంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ జి భారతి రాణి తదితరులు సహకరిస్తారని తెలిపారు.







## ముస్లిం యూత్ ఆధ్వర్యంలో రక్తదానం



మహబూబాబాద్ నేటి శుభోదయ ఆగష్టు24: మహ్మద్ ప్రవక్త 1500వజన్మదినం సందర్భంగా,ఆదివారం స్థానిక రామాస్ ఉన్నత పాఠశాలలో,కంకరబోడ్ ముస్లింమైనారిటీయూత్ అధ్వర్యంలో,రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ నెహ్రు రెడ్ క్రాస్ అధ్యక్షులు ప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలోఇక్బాల్ ఇబ్రహీం డా. హేమంత్ ఆక్రం జహీర్ జహీర్ ఆసిఫ్ ఇన్నా జియా ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తుతో ఎండుతున్న యువ జీవితాలు





ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: సమాజంలో ఎంతో మంది యువత చెడు వ్యసనాలకు బానిసై 100 ఏళ్ళ జీవితాన్ని పాతికేళ్ళకే ముగిస్తున్నారు. అందులో ప్రధానముగా ఇప్పుడు గంజాయి, కొకైన్, డ్రగ్స్ సంపాదన కోసం కొందరు దీన్ని అడ్డు పెట్టు కోని ఎవరు ఎక్కడ ఎప్పుడు దేనితో చనిపోతే మనకు ఎందుకు, మనకు కావలిసినది అప్పనంగా డబ్బులు సంపాదించటం. దీన్ని బేస్ చేసుకొని అభం శుభం తెలియని చిన్న పిల్లలను సహితం దీనికి బానిసలుగా తయారు చేస్తున్నారు. చిన్న ఉదాహరణ ఒకప్పుడు కాపు సారాతో ఎందరో జీవితాలు కూలిపోయి ఊరికి 30 మంది యువ వితంతవు మహిళలు గా మారి కుటుంబం చిన్నా భిన్నం ఐతే అదే కాపు సారా వ్యాపారంలో ఎక్కువ కుటుంబాలు లక్షలు సంపాదించుకోనీ పైకి వచ్చారు అనటంలో ఏమాత్రం సందేహం లేదు. అంటే కాకులను కొట్టి గద్దలకు వేసినట్లు వుంది ఇది ఎక్కువ నిరుపేద మధ్య తరగతి కుటుంబాల మధ్య జరిగిన జీవన మనుగడ పోరాటం. ఇది ఒకే అసలు పుష్ప సినిమాను మైమరిచే విధంగా గంజాయి రవాణా ఎలా సాగుతున్నది దీనిని నివారించకపోతే యువత మనుగడ చాలా కష్టం. మరి ఇప్పుడు గంజాయి, కోకైన్, డ్రగ్స్కు అలవాటు పడి యువత కొట్టుమిట్టాడుతుంటే దీనిని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి ఇలాంటి రుగ్మతను రూపుమాపే విధంగా ముందుకు రావాలి, యూత్ క్లబ్ లు ఏర్పాటు చేసి మత్తు మందు వ్యతిరేక సంఘాల ద్వారా యువతను కాపాడు కోవాలసిన అవసరం ఎంతైనా వుంది. ఇంజనీరింగ్ విద్యార్థులు వివిధ కళాశాల విద్యార్థులు మారుమూల గ్రామీణ గిరిజన ప్రాంతాలు పట్టణాల్లో యాంటీ గంజాయి స్క్వాడ్స్ లు కమిటీ లు వేయాలి అని ప్రతి ఒక్కరూ దీనిపై చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

## రైతులకు అవసరమైన మేరకు యూరియా అందించాలి
### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరా పెంచాలి
### యూరియా పంపిణీలో బయోమెట్రిక్ విధానం తొలగించాలి
### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్



వైరా, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అవసరమైన మేరకు యూరియా అందించడంలో కేంద్ర, ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందాయని, రాష్ట్ర ప్రభుత్వానికి ముందు చూపు లేక యూరియా అందాకా రైతులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం వైరాలో డివిజన్ సోషల్ మీడియా మండల బాధ్యుల సమావేశం బాజోజి రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం కావాలని ఉద్దేశపూర్వకంగా తెలంగాణకు తగిన స్థాయిలో యూరియా అందించకుండా దేశానికి అన్నం పెట్టే రైతన్నలను ఇబ్బందులకు గురి చేస్తూ కుటిల రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తుగా వరి, పత్తి తదితర పంటలు సాగు భూమి అంచనా ఉన్నా కూడా ముందు చూపు లేకుండా పోయిందని, యూరియా అవసరాన్ని గుర్తించకుండా ఆందోళన చేస్తున్న రైతులను అవమానించే విధంగా మంత్రులు, అధికార పార్టీ నాయకులు మాట్లాడటం సబబు కాదని ఆయన గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే యూరియా సరఫరాను పెంచాలని, రైతులకు సరిపడేలా అవసరమైన యూరియా అందించాలని, యూరియా పంపిణీలో బయోమెట్రిక్ విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను, అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని యూరియా ఎరువుల కోసం ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సోషల్ మీడియా డివిజన్ బాధ్యులు గుడిమెట్ల మోహన్ రావు, చెరుకుమల్లి కుటుంబరావు, బదావత్ శ్రీనివాసరావు, అజ్మీరా సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ వెంకట్రావమ్మ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: ఎర్రుపాలెం మండలం, సఖినవీడు గ్రామ మాజీ సర్పంచ్ సూరనేని వెంకట్రావమ్మ ఆదివారం ఉదయం కన్నుమూశారు. ఆమె మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే వారి భర్త, మాజీ వైస్ ఎంపీపీ రామకోటేశ్వరరావుకు నామ ఫోన్ చేసి పరామర్శించారు. గ్రామ అభివృద్ధి కోసం సూరనేని వెంకటరావమ్మ చేసిన కృషి, సామాజిక సేవలను గుర్తు చేసుకున్నారు. ఆమె మరణం గ్రామానికి, కుటుంబ సభ్యులకు తీరని లోటు అని నామ పేర్కొన్నారు. ఈ సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.

## దేవాదాయ కమిటీ అధ్యక్షునిగా కరన్ కోట్. మల్లికార్జున్ ఏకగ్రీవం

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షునిగా.. కరన్ కోట్ మల్లికార్జున్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో... శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన అధ్యక్షునిగా కరన్ కోట్ మల్లికార్జున్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శ్రీ వీరాంజనేయ స్వామి వారి సన్నిధిలో పెద్దల సమక్షంలో... ప్రధాన కార్యదర్శిగా ఆవుల అశోక్, కోశాధికారిగా బస్వ యాదయ్య గౌడ్ ని నియమించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మాజీ వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు యువకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.. కరన్ కోట్ మల్లికార్జున్,.... మాట్లాడుతూ... దేవాలయానికి సేవ చేసే అదృష్టాన్ని కలిగించినందుకు గ్రామ పెద్దలకు యువకులకు మాజీ సర్పంచులకు మాజీ ఎంపిటిసి లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ఆ భగవంతుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని తెలియజేశారు

## పార్టీ ప్రతిష్ఠను నిలబెడదాం

జిల్లా పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు, నేటి శుభోదయ ::: పార్టీ నాయకులంతా ఐకమత్యంగా ఉంటూ, పార్టీ ప్రతిష్ఠను నిలబెట్టే



విధంగా వ్యవహరించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఏలూరు జిల్లా పార్లమెంట్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం ఏలూరులోని క్రాంతి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న గన్ని వీరాంజనేయులు అందరినీ సమన్వయంతో నడిపించారనీ, అదేవిధంగా ఇప్పుడు ఎవరికి అవకాశం వచ్చినా, అందరం సమన్వయంతో కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్ష పదవితో పాటు, కొత్త కమిటీ ఏర్పాటు కోసం నాయకులు ఇచ్చిన పేర్లను హైకమాండ్ దృష్టికి తీసుకెళతామని, వీటిపై గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ అంతిమ నిర్ణయం తీసుకుంటారని ఆ నిర్ణయాన్ని మనందరం గౌరవిద్దామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ అందరితోనూ సఖ్యతగా ఉంటూ, నిరంతరం





ప్రజల్లో ఉంటూ, తన దృష్టికి ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్న పుట్టా మహేష్ కుమార్ వంటి ఎంపీ ఏలూరు పార్లమెంటు నియోజకవర్గానికి దొరకటం ఇక్కడి ప్రజల, కార్యకర్తలు చేసుకున్న అదృష్టమని చెప్పారు. ఎటువంటి వివాదాలు లేకుండా, నిరంతరం జిల్లా అభివృద్దే ధ్యేయంగా పనిచేసే వ్యక్తి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. ఈ సమావేశంలో పార్టీ పరిశీలకులుగా వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా నాగజగదీశ్వరావులతో పాటు, జిల్లా మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జిల్లాకు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమావేశానికి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావటంతో సమావేశం నిర్వహించిన హాలు కిక్కిరిసిపోయింది. మంత్రులు, ముఖ్యనేతల ప్రసంగాల అనంతరం.. జిల్లా అధ్యక్ష పదవితో పాటు, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్ష, ఇతర పదవులకు పోటీ పడే నాయకులు పార్టీ పరిశీలకులను కలిసి తమ పేర్లను పరిశీలించాలని కోరుతూ దరఖాస్తులు ఇచ్చారు. వాటన్నింటినీ పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళతామని మంత్రి గొట్టిపాటి, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నేతలకు హామీ ఇచ్చారు.

## కార్యకర్త అంతిమయాత్రలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం



మహేశ్వరం మండలం పరిధిలోని గట్టుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ కీర్తిశేషులు బొల్లె పాక రవీందర్ మరణ వార్త తెలుసుకున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన గట్టుపల్లి గ్రామం చేరుకొని రవీందర్ పార్టీవదేహానికి పూలమాలవేసి రవీందర్ లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు... బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు...

## రైస్ డయాగ్నొస్టిక్ కార్డియాక్ - ఐ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని



తుక్కుగూడ మున్సిపాలిటీలో బజాజ్ షోరూం దగ్గర రైస్ డయాగ్నొస్టిక్ కార్డియాక్ - ఐ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు.సబితా ఇంద్రారెడ్డి. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సబితమ్మ అభిమానులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శులతో (యాక్టివిటీ, మీడియా - సోషల్ మీడియా, ఆర్గనైజేషన్, అనుబంధ విభాగాలు, న్యాయ విభాగాలు) అవగాహనా సమావేశం...

నేటిశుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ లేళ్ళ అప్పిరెడ్డి, సిపిఆర్ఓ శ్రీ పూడి శ్రీహరి, పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీ టిజెఆర్ .సుధాకర్ బాబు, లీగల్ సెల్ అధ్యక్షుడు శ్రీ ఎం.మనోహర్ రెడ్డి, పలువురు నాయకులు..

**జిల్లా ప్రధాన కార్యదర్శులంటే జిల్లాలో పార్టీకి కమాండర్ లాంటి వారు**
**పార్టీ పునాదులను బలంగా నిర్మించడంలో మీరంతా క్రియాశీలక పాత్ర పోషించాలి**
**మీకు ఇచ్చిన అవకాశాన్ని ఛాలెంజ్‌గా తీసుకుని నిలబడాలి**

**ప్రజల గొంతుకగా వైఎస్సార్‌సీపీది ప్రజాపక్షం అని ప్రజల్లోకి తీసుకెళ్ళాలి -శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి**
**ఈ సమావేశంలో పాల్గొన్న పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి ప్రసంగం...**



జిల్లా ప్రధాన కార్యదర్శులంటే జిల్లాలో పార్టీకి కమాండర్ లాంటివారు. మీరంతా పార్టీకి బలమైన పునాదులను నిర్మించాలి. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ధీటుగా ఎదుర్కోగలిగేలా సిద్ధం కావాలి. పార్టీ కమిటీల నిర్మాణం అనేది ఇప్పుడు మండల స్థాయి నుంచి గ్రామస్థాయిలోకి వెళుతుంది. మనమంతా బలమైన వ్యవస్థగా



రూపొందాం. పార్టీ ఆవిర్భావం నుంచి అనేక అంశాలలో క్రియాశీలకంగా ఉన్నాం. మనం ఒక బలమైన వ్యవస్థాగత నిర్మాణంపై సీరియస్‌గా దృష్టిపెట్టాం. జగన్ కోట్లాదిమంది విశ్వాసం, నమ్మకం చూరగొని చక్కని పాలన అందించారు. సమిష్టిగా పనిచేసినప్పుడే మన పార్టీ బలోపేతం అవుతుంది, అందుకే ఈ ప్రయత్నంలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శులను, జిల్లా అధ్యక్షులతో సమన్వయం చేసుకునేలా దిశానిర్దేశం చేశాం. మీరంతా మీ శక్తిసామర్థ్యాలు నిరూపించుకునే అవకాశం మీకు పార్టీలో కల్పించబడింది. దానిని ఛాలెంజ్‌గా తీసుకుని మీరు నిలబడాలి, పార్టీని నిలబెట్టాలి. అందుకు అవసరమైన టీమ్‌ను సిద్దం చేసుకోవాలి. మండల స్థాయి నుంచి బలమైన నాయకత్వం ఉన్నప్పుడే మనం అనుకున్న ఫలితాలు






సాధించగలుగుతాం. లోపాలు సరిదిద్దుకుని సమన్వయంతో ముందుకెళ్ళాలి. పార్టీ ఓనర్‌షిప్ మెకానిజం అనేది నిరంతరం నడుస్తుండాలి. అందుకు అవసరమైన సమావేశాలు ఎప్పటికప్పుడు జరుగుతూ ఉండాలి. ప్రజాసమస్యలపై నిరంతరం ప్రజలపక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీయడం, ప్రజల గొంతుకగా మనం నిలబడాలి. పార్టీ కేంద్ర కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్ళాలి. పార్టీ కోర్ టీమ్ సిద్ధమయితే మనం విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళగలుగుతాం. ఆకాశమే హద్దుగా మీరు పనిచేయగలిగే అవకాశాన్ని మన నాయకుడు జగన్ గారు మీకు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంపై ఏడాది నుంచే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైంది. సూపర్ సిక్స్ అంటూ ప్రజలను మోసగించారు. రాష్ట్ర ఆదాయం పూర్తిగా పడిపోయింది, వ్యవసాయాన్ని గాలికొదిలేశారు, రైతులు రోడ్లెక్కారు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఘోరంగా ఉంది, విపరీతమైన అప్పులు చేస్తూ ఆ డబ్బులు ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి, అడ్డగోలుగా దోపిడీ, విచ్చలవిడి అవినీతి, రోజుకో పేరుతో కొత్త కొత్త డ్రామాలు, చంద్రబాబు వ్యాఖ్యలు చూస్తే దెయ్యాలు వేదాలు వల్లించడమే అవుతుంది. కూటమి నాయకులు మాఫియా ముఠాల్లా తయారయ్యారు. జగన్ ఒక దార్శనికతతో వ్యవస్థలు బలోపేతం చేస్తే చంద్రబాబు వాటిని నిర్వీర్యం చేస్తున్నారు. పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని అక్రమ కేసులతో మన పార్టీ క్యాడర్‌ను వేధించడం, ప్రతిపక్షాన్ని నామరూపాల్లేకుండా చేయాలని కుట్రలు, కుతంత్రాలు, భయోత్పాతం ద్వారా చేయాలని చూస్తున్నారు, మనం వీటన్నింటిని ధీటుగా ఎదుర్కొన్నాం. మనం బలమైన పార్టీగా నిలబడ్డాం. ఇకముందు కూడా ఇదే పంథాతో ముందుకెళదాం. చంద్రబాబు అబద్దానికి ప్రతిరూపం, కూటమి ప్రభుత్వ బరితెగింపును నిలువరిద్దామని సజ్జల రామకృష్ణారెడ్డి దిశానిర్దేశం చేశారు.

## బంగారం ఆశ చూపి దోచుకున్న, ముఠా అరెస్టు 3 లక్షల నగదు, మొబైల్, ఆటో స్వాధీనం

బాపట్లనేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: బాపట్ల జిల్లా వేటపాలెం మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన మల్లి ముంగా మల్లెల రాజేష్ నాయకత్వంలోని బంగారం ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే విజయవాడకు చెందిన షేక్ రెహమాన్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో "బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారం విడిపించి, మార్కెట్ రేట్ ప్రకారం కొనుగోలు చేసి మిగిలిన డబ్బులు కస్టమర్లకు ఇస్తాం" అని వచ్చిన ప్రకటనను నమ్మాడు. ఆ ప్రకటన ఆధారంగా ముఠా సభ్యులు రెహమాన్‌ను చీరాలకు పిలిపించి, బంగారం విడిపించడంలో సహాయం చేస్తామని నమ్మబలికారు. రెహమాన్‌ను వేటపాలెం మండలం లక్ష్మీపురం గ్రామంలోని మల్లెల రాజేష్ ఇంటికి తీసుకెళ్లి, ఇంటిలో ముఠా సభ్యులు చుట్టుముట్టి కత్తులతో బెదిరించారు. అతని వద్ద ఉన్న ?4 లక్షల నగదు, జేబులోని ?4 వేల రూపాయలు, శాంసంగ్ గెలాక్సీ %ూ%35 మొబైల్ ఫోన్ లాక్కొని, అతన్ని కత్తితో చంపడానికి ప్రయత్నించారు. ఈ దాడిలో రెహమాన్ నుదుటిపై గాయం కాగా, తృటిలో తప్పించుకొని చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై వేటపాలెం ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, ముఠా సభ్యులు అరెస్టయ్యారు.



### అరెస్టయిన వారు:

మల్లి ముంగా మల్లెల రాజేష్ లక్ష్మీపురం, వేటపాలెం మండలం కావటి నాగరాజు మోహనరావు యానాది సంగం, దండుబాట, చీరాల అన్నారెడ్డి ఇంద్ర మధు, యానాది సంగం, కొత్తపాలెం, చీరాల మల్లి ముంగా మల్లెల మౌనిక రాజేష్, లక్ష్మీపురం, వేటపాలెం మండలం చిన్నబోతుల చంటి,సువర్ణపురం, వేదులపల్లి మండలం

### స్వాధీనం చేసుకున్న వస్తువులు:

?3,00,000 నగదు శాంసంగ్ గెలాక్సీ ఏ 35 మొబైల్ ఫోన్ నేరానికి ఉపయోగించిన ఆటో ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన ఎస్సై జనార్ధన్, రూరల్ సీఐ శేషగిరి రావు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ అభినందించారు. వారికి ప్రకటించిన రివార్డులను చీరాల డిఎస్పీ మొహమ్మద్ మోయిన్ ఆధ్వర్యంలో అందజేశారు...

## ప్రజా కళల పరిరక్షణకు ఉద్యమించండి



**సెప్టెంబర్ 15న జానపద వృత్తి కళాకారుల మండల సదస్సుకు వేలాదిగా తరలిరండి**

**ప్రజానాట్యమండలి మాజీ నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.వి.రామిరెడ్డి పిలుపు**

నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: పాశ్చాత్య సంస్కృతి విష కౌగిళ్ళలో నలిగిపోతున్న ప్రజా కళల పరిరక్షణకు ప్రజా కళాకారులు మరో మారు ఉద్యమించాలని ప్రజానాట్యమండలి మాజీ నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేవీ రామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారము స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో ప్రజానాట్యమండలి మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేవీ రామిరెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో పెరిగిపోతున్న పాశ్చాత్య విష సంస్కృతి ప్రభావంతో యువత, మహిళలు, విద్యార్థులు పక్కదారి పడుతూ కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు సైతం పాశ్చాత్య విశ సంస్కృతిని ప్రోత్సహిస్తూ సమస్యలపై ప్రశ్నించే తత్వాన్ని ప్రజలు కోల్పోయేలా తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించే తత్వాన్ని మేలుకొలిపేలా ప్రజా కళలు సారథ్యం వహించాలన్నారు. ప్రజా కళాకారులు ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండగా కళారూపాలను రూపొందించి తద్వారా ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రజా ఉద్యమాల రూపకల్పనలో కళారూపాలు అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తాయన్నారు. సమాజ మార్పు, ప్రజల చైతన్యంలో ప్రముఖ పాత్ర పోషించిన ప్రాచీన జానపద వృత్తి కళలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి కళాకారుడుపై ఉందన్నారు. తెలుగు వారికి అపూర్వమైన జానపద కళా వారసత్వం కలిగి ఉందన్నారు. జానపద కళా సాహిత్యం ద్వారా జాతి సంస్కృతిని తెలియజేస్తుందన్నారు. ఒక జాతి నిర్మాణానికి అవసరమైన ఆకారాలు జానపద కళలు అందిస్తాయన్నారు. ఇలాంటి సంస్కృతి వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జానపద ప్రదర్శన కళలకు తెలుగు భూమి పండిన పంట పొలం లాంటిదన్నారు. ఎన్నో రకాల జానపద ప్రదర్శన కళలు తెలుగు నేలను సుసంపన్నం చేశాయన్నారు. వాటిలో వృత్తి జానపద కళలు, సర్వజానపద కళలు ప్రముఖ పాత్ర పోషించాయన్నారు. వృత్తి జానపద కళలు జాతిని తెలియజేయడంతో పాటు జీవనోపాధిని కల్పించగా, సర్వ జానపద కళలు ప్రజలకు వినోదాన్ని విజ్ఞానాన్ని అందిస్తాయన్నారు. వృత్తి జానపదంలో ఒగ్గుకథ, బైండ్లకథ, కొమ్ముల కథ, పాండవ కథ, హరిదాసు, తప్పెటగుళ్ళు, తోలుబొమ్మలాట, గంగిరెద్దులాట, రాజన్న డప్పు వాయిద్యాలు ప్రధానమైనవి కాగా, సర్వ జానపదంలో కోలాటం, చెక్కభజన, పండరి భజన, సెల్ భజన వంటివి ప్రముఖ పాత్ర పోషించేవన్నారు. దేశవ్యాప్తంగా వృత్తి జానపద జానపద కళలే ఎక్కువగా ప్రాచుర్యంలో ఉండేవన్నారు. అటువంటి మహత్తరమైన జానపద వృత్తి కళలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజా కళాకారులపై ఉందన్నారు. సమాజంలో ప్రజా చైతన్యంలో ప్రముఖ పాత్ర పోషించిన జానపద వృత్తి కళాకారుల పట్ల నేటి పాలకులు వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 52 ఏళ్లు నిండిన ప్రతి కళాకారునికి గుర్తింపు కార్డులతో పాటు పింఛను మంజూరి చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. కళాకారుల సమస్యల పరిష్కారంలో భాగంగా సెప్టెంబర్ 15న నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో చేపట్టిన జానపద వృత్తి కళాకారుల మండల స్థాయి సదస్సుకు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మారుతి కొండలరావు, నందిగామ కృష్ణ, డివిజన్ నాయకులు దేగల వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు గాదే వెంకటేశ్వర్లు, కాల్వకోటేశ్వరరావు, మండల ఇన్చార్జులు కట్టేకోల వెంకన్న, దండా సూర్యనారాయణ, నాయకులు రామయ్య, కే సుగుణ, పొట్టపింజర ఏసోబు, పోతనబోయిన పెరుమాళ్ళు, సామల మల్లికార్జునరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జైపాల్ రెడ్డికి 15 వేలు ఆర్థిక సాయం
### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య



షాద్ నగర్,ఆగస్ట్ 248(నేటి శుభోదయ): జడ్చర్లకు చెందిన జైపాల్ రెడ్డి అనే వ్యక్తి కాంకెన్ వాటర్ ప్యూరిఫైయర్ లో పనిచేస్తూ,మిషిన్లు తీసుకొని ట్రైన్ ఎక్కుతుండగా కాలి జారి సందులో పడిపోయాడు.ఈ ప్రమాదంలో అతని రెండు కాళ్లు విరిగిపోయాయి.ఈ విషయాన్ని తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య చలించి పోయి,జైపాల్ రెడ్డికి తన వంతు సహాయంగా15,000 ఆర్థిక సాయం అందజేశారు.

## కొందుర్గు న్యూ మాంక్స్ కుంగ్ ఫూ విద్యార్థుల ప్రతిభ
### న్యూ మాంక్స్ కుంగ్ ఫూ విద్యార్థులను అభినందించిన కొందుర్గు వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్



షాద్ నగర్,ఆగస్ట్ 24 (నేటి శుభోదయ): హైదరాబాద్ యూసుఫ్ గూడా కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో బ్రూస్లీ జెట్ జిత్కొండో వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ ఆల్ స్టైల్ కుంగ్ ఫు అండ్ కరాటే ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ టోర్నమెంట్లో కొందుర్గు న్యూ మాంక్స్ కుంగ్ ఫూ విద్యార్థులు ప్రతిభ ఘనపరిచారు. ఈ పోటీలో అమ్మాయిల అండర్ 12,14 కటాస్,ఫైరింగ్ విభాగంలో ఎదిర అనునయ,ఎండి నహీద్ మొదటి సానం దక్కించుకుని గోల్డ్ మెడల్ సాధించరు.అబ్బాయిల 8,12,16 కటాస్,ఫైరింగ్ విభాగంలో హర్షవర్ధన్ గౌడ్,సాయి తేజ,ఎండి ముజీబ్ అద్భుతమైన ప్రదర్శన ఘనపరిచి గోల్డ్,సిల్వర్,బ్రౌన్ మెడల్స్ సాధించారు.మాస్టర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.సాధించిన విద్యార్థులకు న్యూ మాంక్స్ కుంగ్ ఫూ జిల్లా ప్రెసిడెంట్,కొందుర్గు వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,తెలంగాణ చీఫ్ ఇన్స్ట్రక్టర్ నక్క బాలరాజు హర్షం వ్యక్తం చేశారు.అని న్యూ మాంక్స్ కుంగ్ ఫూ తెలంగాణ అసిస్టెంట్ ఇన్స్ట్రక్టర్,రంగారెడ్డి జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ప్రెసిడెంట్ జిల్లెల్ల రమేష్ మాస్టర్ ఒక ప్రకటనలో మీడియకు తెలిపారు.

## కూటమి ప్రభుత్వం వైఫల్యాలును
# గడప గడపకి తెలియజేయాలి
### ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, ఆగస్టు 24 (నేటి శుభోదయ) : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఓమ్మంగి వి కన్వెన్స్ ఫంక్షన్ హాల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమం వైసీపీ మండల కన్వీనర్ రామిశెట్టి బుల్లిరామకృష్ణ అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజవర్గ ఇన్చార్జ్ గిరిబాబు మాట్లాడుతూ తన తండ్రి అయినా ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం కుదుటపడిందని, ఆయన ఆరోగ్యంగా తిరిగి రావాలని కోరి పూజా కార్యక్రమంలో నిర్వహించిన వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులకు అభిమాను లందరికీ శిరస్సు వహించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బాబు షూరిటీ మోసం గ్యారంటీ నినాదాన్ని గడపగడపకు తీసుకువెళ్లాలని, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసే ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తలపెట్టిన సూపర్ సిక్స్ పథకాలలో లోపాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకంలు పార్టీతో సంబంధం లేకుండా అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా అలాగే పలువురు వైకాపా నేతలు ప్రసంగిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. అనంతరం బాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి, గూడాల వెంకటరత్నం, దళే చిట్టిబాబు, బంకు శ్రీను, జల్లిగంపల ప్రభాకర్ రావు, దొడ్డిపట్ల సోమన్న దొర, సాన నూకరాజు నాయుడు, చింతల రాజు, దేవ లక్ష్మణ సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితర పాల్గొన్నారు.



## చిన్న శంకర్ల పూడి అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటా
### వైసీపీ కో ఆర్టినేటర్ ముద్రగడ గిరి బాబు



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు, ఆగస్టు 24, (నేటి శుభోదయ): ప్రత్తిపాడు మండలం చిన్న శంకర్ల పూడి గ్రామంలో ఇటీవల కాలంలో అగ్ని ప్రమాదంలో సర్వసం కోల్పోయిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించి ఘటన సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇటువంటి సంఘటన జరగడం దురదృష్టకరమని, నా తండ్రి ముద్రగడ పద్మనాభం అనారోగ్యంతో హైదరాబాదులో ఉండడంతో జరిగిన ఘటనను మండలపార్టీ నాయకులకు తెలియజేశానని, నియోజకవర్గానికి వచ్చిన వెంటనే చిన్న శంకర్ల పూడి గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించాలని అనుకుని బాధితు కుటుంబాలను పరామర్శించానని బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని గిరిబాబు తెలిపారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఆరు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని గిరిబాబు బాధిత కుటుంబాలకు అందజేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని జరిగిన ఘటన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేసేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ జిల్లా అధ్యక్షులు గౌతు స్వామి, వైసిపి మండల కన్వీనర్ రామిశెట్టి నాని , సర్పంచ్ ఏపూరి రామారావు, ఎంపీటీసీ పిల్లా చిన్నా, దాడిశెట్టి నూక పతి, దలే చిట్టిబాబు, దాడిశెట్టి చక్రధర్, ఏపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 24(నేటి శుభోదయ): ఇందూర్ నగరం : హిమేశ్వర గణేష్ మండలి వారు పులాంగ్ చౌరస్తాలో నిర్వహించిన గణపతి ఆగమానం కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బ్రిటిష్ పాలకుల బానిస సంకెళ్లు తెంచడానికి హిందువులు అంత ఏకం కావాలని,భారతీయుల్లో జాతీయ వాదాన్ని రగిలించడానికి ఆనాడు బలగంగాధర్ తిలక్ వినాయకచవితిని ప్రారంభించడం జరిగిందని అన్నారు.అనంతరం మొఘలుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా హిందూ ధర్మాన్ని రక్షించడానికి హిందువులను ఒకటి చేయడానికి ఛత్రపతి శివాజీ మహారాజ్ గణపతి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారాని పేర్కొన్నారు.బలగంగాధర్ తిలక్ అయినా ఛత్రపతి శివాజీ మహారాజ్ కోరుకున్నట్లుగా హిందువులు అంత ఒకటి కావాలని,మన దేశం మీద,మన ధర్మం మీద దాడి జరిగితే హిందువులు అంత సంఘటీతంగా ఒక్కటై తగిన బుద్ది చెప్పాలన్నారు. ఇప్పటికి నిజాం వారసులు కొంత మంది మన ధర్మం పైన,మన గుడుల పైన,మన ఆడబిడ్డల పైన దాడులు చేస్తున్నారని,హిందువులు చూస్తూ ఊరుకోకుండా అందరం ఒక్కటై వారికీ తగిన బుద్ది చెప్పాలని అన్నారు.మన ఐక్యత హిందూ ధర్మ సంస్కృతి,సంప్రదాయాలను బావి తరాలకు అందించాల్సిన బాధ్యత యువతపైన ఉందన్నారు కాబట్టి మన పండుగలను భక్తి శ్రద్దలతో నియమనిష్ఠలతో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేసారు.గణపతి ప్రతిష్టపన నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మండపం నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ,ఇందూరు సుధా,మఠం పవన్,పవన్ ముందడ,మరవర్ కృష్ణ, గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ అలీ షబ్బీర్ 45 సంవత్సరాల రాజకీయ జీవన ప్రస్థానం పుస్తక ఆవిష్కరణ

### గాంధీభవన్ లో పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
### ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మీనాక్షి నటరాజన్ ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క
### కార్యక్రమంలో పాల్గొన్న క్యాబినెట్ మంత్రులు ముఖ్య నాయకులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 24(నేటి శుభోదయ): ఎన్నో ఒడిదుడుకుల మధ్య మొదలైన రాజకీయ ప్రస్థానం ఒకే పార్టీలో 45 సంవత్సరాలు ఎన్ ఎస్ యు ఐ,యూత్



కాంగ్రెస్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,ఉమ్మడి రాష్ట్రంలో రెండుసార్లు మంత్రి,ఎం ఎల్ సి శాసనమండలి ప్రతిపక్ష నేత, ప్రభుత్వ సలహాదారుగా నేటి వరకు ప్రయాణం తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ మార్గదర్శిగా నిలిచిన నేత జీవితాన్ని,ఆయన దూరదృష్టిని ఆవిష్కరించే ఒక ప్రత్యేక పుస్తకం వెలుగులోకి షబ్బీర్ అలీ జీవితం,రాజకీయ ప్రయాణం,ఆయన విజనరీ భావనను చక్కగా వివరించేలా ఈ పుస్తకం చదివే ప్రతి పాఠకుడికి ఆయన జీవన గమనం స్పష్టంగా అర్థమయ్యేలా, స్పూర్తిదాయకంగా ఉంటుంది.

### బాల్యం నుంచి మంత్రి,మండలి ప్రతిపక్ష నాయకుడు,ప్రభుత్వ సలహాదారు,పదవివరకూ - పూర్తి కథనం

షబ్బీర్ అలీ బాల్యం,విద్యాభ్యాసం మొదలుకొని,విద్యార్థి నాయకుడిగా ఆయన పోషించిన పాత్రను ఈ పుస్తకంలో ప్రస్తావించారు. విద్యార్థిగా ఉన్నప్పటికీ,ప్రజల సమస్యల పట్ల చూపిన చొరవను ఫొటోలతో కలిపి వివరించారు.రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సమయంలో ఎదుర్కొన్న కష్టాలు,ఎమ్మెల్యేగా చేసిన సేవలు,మంత్రిగా పోషించిన బాధ్యతలు కూడా ఈ పుస్తకంలో చోటు చేసుకున్నాయి.తొలిసారిగా మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి దాకా ఆయన పోరాటాలు,తన పనితీరుతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన షబ్బీర్అలీ,ఆ దశల్లో ఎలా వ్యవహరించారన్నది ఈ పుస్తకం చెప్పే కథ.మావోయిస్టుల బాంబుదాడి ఘటన నుంచి ప్రభుత్వ సలహాదారుదాకా ఉగ్రవాయి శివారులో జరిగిన బాంబు దాడి అనంతరం ఆయన చూపిన ధైర్యం,పట్టుదల,ఆయన ప్రజలతో కలిసే తీరు,వారి సమస్యలను అడిగి తెలుసుకున్న విధానం హృదయాన్ని హత్తుకునేలా ఉంటుంది. ఆయన తీసుకున్న విధానాలు, ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేకంగా రైతులకు,లో వోల్టేజ్ సమస్య తీర్చడం వందలాది సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేయడం,సాగునీటి ప్రాజెక్టు



కోసం పోరాటం,110 కిలోమీటర్ల నుండి తాగునీరు అందించి గొంతు నింపడం,యువతకు,మహిళలకు ఎంతో ఉపయోగ పడే ఎన్నో కార్యక్రమాలు,కామారెడ్డి అభివృద్ధికై ప్రత్యేక దృష్టి అన్ని ఈ పుస్తకం లో గలవు.

## వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి
### రూరల్ సిఐ సోమేశ్వరరావు




గుడివాడ, ఆగస్టు 24 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కృష్ణాజిల్లా గుడివాడ రూరల్ నందివాడ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గరూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా,వీధుల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహించే వారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆ కమిటీ వారిదే పూర్తి బాధ్యత అని గుర్తించాలి, పబ్లిక్ ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేయువారు సంబంధిత పంచాయితీ వారి అనుమతి తీసుకోవాలని, సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసేవాళ్లు అట్టి స్థలానికి సంబంధించిన యజమాని అనుమతి తప్పనిసరిగా పొందవలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేయు ప్రదేశాలలో ప్రజలకు గాని ట్రాఫిక్ గాని ఎటువంటి ఆటంకాలు కలగజేయరాదన్నారు.పోలీస్ స్టేషన్ ద్వారా అధికారుల అనుమతి తీసుకుని మాత్రమే మైకులు సౌండ్ బాక్స్ లు వంటివి పెట్టుకోవాలి. ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా సౌండ్ పెట్టాలన్నారు.డీజే లు వంటి వాటికి అనుమతి ఉండదనారు.రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని, మండపంలో హుండీలు విలువైన వస్తువులు పెట్టుకున్న ఎడల వాటి పూర్తి బాధ్యత కమిటీ వారే తీసుకోవాలన్నారు.విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ అధికారులు నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలని, ఎటువంటి షార్ట్ సర్క్యూటలకు తావు ఇవ్వకుండా లైటింగ్ వంటివి పెట్టుకోవాలన్నారు. ఇతర మతాల వారికి గాని ప్రార్ధన మందిరాలకు గాని ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, విభేదాలకు చోటు ఇవ్వకుండా శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలు పేరిట అశ్లీల నృత్యాలు రికార్డింగ్ డాన్సులు, అసభ్య మేళములు వంటివి జరిపినట్లయితే తగిన చట్టమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండపానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లు బారికేళ్ళు వంటివి ముందుగానే పెట్టుకోవాలన్నారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఊరేగింపు సమయంలో నిమజ్జనం చేయడానికి వెళ్ళు సమయంలో మద్యం వంటివి సేవించకుండా శాంతిభద్రతలు కి భంగం కలిగించడం వంటివి చేయరాదని, అటువంటివారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఊరేగింపు తేదీ మరియు ఊరేగింపులో పెట్టదలిచిన కార్యక్రమాలు వివరాలు ముందుగానే పోలీస్ వారికి తెలియజేసి ఊరేగింపులో ఉపయోగించే వాహనాలు డ్రైవర్ల రికార్డులు ఆధార్ కాపీలు పోలీసు వారికి ఇవ్వవలన్నారు రూరల్ పరిధిలో ఆయా వీధుల్లో వివిధ కూడళ్ల వద్ద మండపాలను ఏర్పాటు చేసుకుంటున్నామని పోలీసు వారికి తప్పనిసరిగా తెలియజేసి పై నియమాలు అన్ని తప్పకుండా పాటిస్తామని నోటరీ చేసి స్టేషన్ లో ఇవ్వాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లు ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజలు విజయవంతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు కోరారు.

## సీతారామ ప్రాజెక్ట్ పై ప్రభుత్వం నిర్లక్ష్యం
### కేంద్ర ప్రభుత్వం నానో యూరియా ను ప్రోత్సాహించేందుకు యూరియా సరఫరా లో కోత
### నెల రోజుల నుంచి మూతపడిన రామగుండం యూరియా ఉత్పత్తి పరిశ్రమ వెంటనే పునరుద్ధరణ చేయాలి
### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



కారేపల్లి, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాల సాగు భూములు కు నీరు అందించే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడం లో ప్రభుత్వాలు ఇరవై సంవత్సరాల నుంచి తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.ఆదివారం కారేపల్లి మండలం పాటిమీదిగుంపు లో రైతు సదస్సులో రాంబాబు మాట్లాడుతూ 2000 సంవత్సరం నుంచి మూడు వరుస వ్యవసాయ సీజన్లలో వచ్చిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో, ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు కూడా బీడు గా మారిన నేపథ్యంలో ఖమ్మం జిల్లా సాగు కు గోదావరి జలాలు తరలింపు మాత్రమే పరిష్కారం అని 2003 లో ఖమ్మం పార్లమెంట్ మాజీ సభ్యులు తమ్మినేని వీరభద్రం గోదావరి జలాలు సాధన మహా ప్రస్థానం పాదయాత్ర నిర్వహించారు అని గుర్తు చేశారు, రాష్ట్రం లో 2004 లో అధికారం లోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 2025 డిసెంబర్ 31 దుమ్ముగూడెం ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసిన నేటికీ పూర్తి చేయుడంలేదు అన్నారు, 2016 కేసిఆర్ నాయకత్వం లో ప్రభుత్వం రిడిజైన్ పేరు తో మార్పు చేసి సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ జూలూరుపాడు మండలం చివరి వరకు పూర్తి చేసింది అని, తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నిధులు కేటాయింపులు లేకపోవడం తో పనులు కొనసాగడం లేదని అన్నారు , గోదావరి జలాలు పాలేరు కు అనుసంధానం చేయడం తోపాటు కామేపల్లి, కారేపల్లి మండలాల పరిధిలో సాగు భూములు కు నీరు అందించాలని, సీతారామ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేయాలి అని రైతు ఉద్యమం చేస్తామని అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం ముందుకు జరగడం, ఇతర పంటలు సాగు తగ్గి పత్తి సాగు పెరగడం, కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా లో కోత పెట్టడం వల్ల తెలంగాణ రాష్ట్రం లో తీవ్ర యూరియా కొరత ఏర్పడింది అని అన్నారు, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో ఉన్న రామగుండం యూరియా ఉత్పత్తి పరిశ్రమ ఎందుకు నెల రోజుల నుంచి మూసి వేసి తెలంగాణ కు వచ్చే యూరియా వాటా రాకుండా చేశారు అని రైతుల ఆవేదన అర్థం చేసుకోకుండా మంత్రులు యూరియా సమస్యల రాజకీయ పార్టీ ల సృష్టి అంటూ ప్రకటనలు చేయడం సహేతుకం కాదు అన్నారు రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం ఐక్య రైతు ఉద్యమమే మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కే నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, నాయకులు సీతారామయ్య,మాజీ సర్పంచ్ రాంబాయిమ్మ, ధనమ్మ, వెంకన్న, శ్రీనివాసరావు, మన్నెం బ్రహ్మయ్య రవి, వినోద్, తదితరులు పాల్గొన్నారు తెలంగాణ రైతు సంఘం గ్రామ కమిటీ ఎంపిక చేశారు.

## అరాచక పాలనతో కూటమి ప్రభుత్వం
### ప్రజల చేతిలో తప్పదు గుణపాఠం -ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: అభివృద్ధిని గాలికొదిలి అప్రజాస్వామిక, అరాచక పాలనతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి మండిపడ్డారు. అందులో భాగంగానే దాడులు, దౌర్జన్యాలతో తెలుగుదేశం నేతలు రెచ్చిపోతున్నారని ఆయన ఆరోపించారు. విజ్ఞులైన ప్రజలు అంతా గమనిస్తున్నారనీ.. తగిన గుణపాఠం నేర్పించేందుకు సిద్ధంగా ఉన్నారనీ.. లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం టి.అన్నవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రసాద్పై శనివారం రాత్రి అదే గ్రామానికి చెందిన టీడీపీ నేతలు దాడి చేసారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడి గుంటూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రసాద్ చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పార్టీ నేతలతో కలిసి ఆదివారం ఉదయం ఆసుపత్రికి వెళ్లి ప్రసాద్ పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని ఆరోపించారు. ఒక పథకం ప్రకారం వరుసగా జరుగుతున్న దాడులే అందుకు నిదర్శనమని ఆయన నిందించారు. అందులో భాగంగానే పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం టి.అన్నవరంలో ప్రసాద్పై పాశవికంగా దాడి చేసినట్లు ఆయన చెప్పారు. ఆ గ్రామంలో తమకు ఎదురే లేకుండా చేసుకోవాలన్న ఏకైక లక్ష్యంతో ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోందని పేర్కొన్నారు. కేవలం 2024 ఎన్నికల సమయంలో కూటమి నేతలు చేస్తున్న రిగ్గింగ్కు అడ్డుపడ్డాడనే కారణంగా భౌతిక అంతానికి పూనుకోవడం అత్యంత దుర్మార్గమని తెలిపారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు.



# సన్ డే ఆన్ సైకిల్




విజయవాడ, ఆగష్టు 24 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు ఫిట్ ఇండియా లో భాగంగా విజయవాడ సిటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఐదో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ ఆదివారం ఉదయం సన్ డే ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ఎప్పుడూ ప్రజల భద్రత కోసం కష్టపడుతూ 24 గంటలు విధుల్లో ఉంటారని, వారిలో శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం చాలా అవసరమని , సైక్లింగ్ తో ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, మానసిక ఒత్తిడి తగ్గుతుందని, ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించగలరని అన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620